# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

## తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 02 సంచిక : 178 సోమవారం 20-05-2024 పేజీలు : 5



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దినపత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# అక్కడ ఎమ్మెల్సీ అభ్యర్థులు ముగ్గురూ..
# బీజేపీ వాళ్లే..?

**హైదరాబాద్:రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల సమరం వేడి చల్లారక ముందే రాష్ట్ర రాజకీయాలను ఎమ్మెల్సీ ఉప ఎన్నిక వేడెక్కిస్తోంది. ఈ ఉప ఎన్నికను అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, భారతీయ జనతా పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అక్కడ పోటీ చేసిన ప్రధాన పార్టీల ఎమ్మెల్సీ అభ్యర్థులు ముగ్గురూ.. బీజేపీ వాళ్ళే. ఓకే పార్టీ నుండి ముగ్గురు అభ్యర్థులు ఎందుకు పోటీ చేస్తారనేదే. కదా మీ అనుమానం..? ఒకరు బీజేపీ నుండి పోటీ చేయగా, ఇద్దరూ గతంలో బీజేపీలో పనిచేసిన నేతలే ఇప్పుడు పోటీ పడుతున్నారు. జంపింగ్‌లతో వరంగల్ - ఖమ్మం నల్లగొండ -పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఆసక్తికరంగా మారింది.లోక్ సభ ఎన్నికల ఫలితాలు వెలువడక ముందే వరంగల్-ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ప్రధాన పార్టీలు ప్రచారంతో హోరెత్తిస్తున్నాయి.**



2021లో ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిచారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ పదవి కాలం మార్చి 2027 వరకు ఉంది. ఈ ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నిక పోరు ఆసక్తికరంగా మారింది.వరంగల్ %-% ఖమ్మం %-% నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులతో సహా 52 మంది పోటీ పడుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నిక మూడు ప్రధాన పార్టీలకూ ప్రతిష్టాత్మకంగా మారింది. సిట్టింగ్ సీటును నిలబెట్టుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పావులు కదుపుతుండగా, ఈసారి ఎలాగైనా పాగా వేయాలనే కాంగ్రెస్ పట్టుదలతో వ్యవహరిస్తోంది. గత ఎన్నికల్లోనూ బలమైన ఓట్లు సాధించడమే కాకుండా విద్యావంతుల ఆదరణ తమకే ఉందని నిరూపించే సంకల్పంతో బీజేపీ ఈ స్థానంపై కన్నేసింది. ఇక్కడి కాంగ్రెస్ నుండి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నుండి ఏనుగుల రాకేష్ రెడ్డి బరిలో ఉన్నారు. మూడు ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థుల విషయంలో ఒక విశేషం ఉంది.ఈ ముగ్గురు అభ్యర్థులు ఒకప్పుడు భారతీయ జనతా పార్టీలో పాత కాపులే కావడం ఆసక్తికరంగా ఉంది. రాజకీయ అవకాశాల కోసం బీజేపీ నుంచి ఇతర పార్టీలోకి జంపింగ్ చేసిన నేతలు ఇప్పుడు పోటీ పడుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ తరపున పోటీ చేస్తున్న ప్రేమేందర్ రెడ్డి మొదటి నుంచి పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ వచ్చారు. ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 2021లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ తరపున ప్రేమందర్ రెడ్డి పోటీ చేసి ఓటమి చవిచూశారు. మరోసారి ఆయన తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న కూడా ఒకప్పుడు బీజేపీ నేతగా ఉన్నారు. ప్రజల గొంతుకగా ఉంటానంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శల దాడి చేసిన తీన్మార్ మల్లన్న.. బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా బీజేపీయే అంటూ కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. కొద్ది రోజులకే బీజేపీలో సరైన అవకాశాలు, ప్రాధాన్యత లేదని భావించిన మల్లన్న కాంగ్రెస్ లోకి జంప్ చేసి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్సీ బరిలో ఉన్నారు. గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తీన్మార్ మల్లన్న రెండో స్థానంలో నిలిచారు. దీంతో ఈ స్థానంలో ఎలాగైనా కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్న పార్టీ అభ్యర్థిగా బరిలోకి దించింది.బీఆర్ఎస్ నుండి పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా గతంలో బీజేపీ నేతనే కావడం విశేషం. రాకేష్ రెడ్డి బీజేపీలో విద్యార్థి నేతగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, అంచలంచెలుగా ఎదిగి పార్టీ అధికార ప్రతినిధిగా కూడా వ్యవహరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టికెట్ ఆశించి భంగపడిన రాకేష్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరారు. సిట్టింగ్ స్థానం కావడంతో దీన్ని నిలబెట్టుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ బలమైన విద్యార్థి నేతగా పేరున్న రాకేష్‌రెడ్డిని పోటీలో నిలిపింది. సోషల్‌మీడియా, మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం సాగించి పట్టభద్రుల్లో పట్టు సాధించాలని మూడు ప్రధాన పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. మూడు పార్టీలు బలమైన అభ్యర్థులను పోటీకి నిలపడం ద్వారా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోరు రసవత్తరంగా సాగుతోంది. ఒకప్పటి పార్టీ పాతకాపులే జంపింగ్ చేసి ప్రధాన పార్టీ అభ్యర్థులుగా పోటీ పడుతుండడంతో ఇక్కడి ఉప ఎన్నిక ఆసక్తికరంగా మారింది.బీజేపీ వాళ్లే..?

- రాయబరేలికి గుడ్‌బై చెప్పి ఇప్పుడు తనయునికి వోట్లు అడుగుతున్నారు
- రెండు లోక్‌సభ సీట్లకు రాహుల్ పోటీపై ఆక్షేపణ
- 'కుటుంబ ప్రాధాన్య' పార్టీలపై హెచ్చరిక
- మావోయిస్ట్ భాష మాట్లాడుతున్న రాహుల్

# కాంగ్రెస్ అవినీతికి తల్లి- ప్రధాని మోదీ



**జంషెడ్‌పూర్ :** జంషెడ్‌పూర్‌లో కాంగ్రెస్, ముక్తి మోర్చాలపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన ఇవాళ జంషెడ్‌పూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్, జేఎంఎంలు అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ప్రధాని మోడీ అన్నారు. వారు అవినీతి, అబద్ధాల గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నారన్నారు. కాంగ్రెస్, జేఎంఎం తమ ఇళ్లలో నల్లధనాన్ని కుప్పగా ఉంచుకున్నాయని ప్రధాని అన్నారు. కాంగ్రెస్, జేఎంఎం వంటి పార్టీలు మన జారండ్‌ను ప్రతి అవకాశంలోనూ కొల్లగొట్టాయని ప్రధాని మోడీ అన్నారు. కాంగ్రెస్ అవినీతికి తల్లి. కాంగ్రెస్, జేఎంఎం ప్రజలకు అభివృద్ధి ఏ, బీ, సీ, డీ కూడా తెలియదని, వారి సమస్యలు పేదల ఆస్తులను ఎక్స్‌రే చేయడం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను లాక్కోవడం, మోడీ జీని ప్రతిరోజూ దుర్వినియోగం చేయడం వారు ఇంతకు మించి ఆలోచించలేరన్నారు.జారండ్‌లో జేఎంఎం భూ కుంభకోణానికి పాల్పడిందని ప్రధాని మోడీ అన్నారు. పేద గిరిజనుల భూములను లాక్కొని సైన్యం భూములను లాక్కున్నారు. వారి ఇళ్ల నుంచి బయటపడిన కరెన్సీ నోట్ల పర్వతాలు మీ సొంతం. ఈ నిజాయితీ లేని వ్యక్తుల రహస్య స్థావరాల నుండి మోడీ డబ్బును రికవరీ చేస్తున్నారు.

ప్రభుత్వ ఖజానాకు చేరవేసేందుకు నేను ఈ డబ్బును రికవరీ చేయడం లేదని, ఈ డబ్బు మొత్తం ఎవరికి చెందుతుందో ఆ పేదలకు తిరిగి ఇచ్చే మార్గం కోసం నేను వెతుకుతున్నానని, ఇది మోడీ హామీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ పారిశ్రామికవేత్తలను దేశ శత్రువులుగా పరిగణిస్తోంది. మాకు డబ్బులు ఇవ్వని వ్యాపారులపై దాడులు చేస్తాం అంటే కాంగ్రెస్, జేఎంఎం లాంటి పార్టీలు దేశంలోని పరిశ్రమల గురించి పట్టించుకోవడం లేదని ఆ పార్టీ నేతలు బాహాటంగానే చెబుతున్నారు. వారి అవినీతి, దోపిడీ గురించి వారు ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ యువరాజులు పరిశ్రమలను, పారిశ్రామికవేత్తలను, పెట్టుబడులను ప్రతిరోజూ వ్యతిరేకిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఏ పారిశ్రామికవేత్త తమ

మిగతా 2లో

# నా ఓటు ఆమ్ ఆద్మీ పార్టీకే: రాహుల్ గాంధీ



**-అరవింద్ కేజ్రీవాల్ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తారని వెల్లడి**
**-రెండు పార్టీల మధ్య బలమైన మైత్రికి సూచనగా నిర్ణయం**
**-ఢిల్లీలోని ఏడు లోక్ సభ స్థానాలను కూటమి**
**-గెల్చుకోవాలని ఆప్, కాంగ్రెస్ కార్యకర్తలకు సూచన**

**ఢిల్లీ:** లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ఢిల్లీలో జరగనున్న పోలింగ్ లో తన ఓటు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అభ్యర్థికే వేస్తానంటూ వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా, ఆప్ చీఫ్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేస్తారని చెప్పుకొచ్చారు. ఈమేరకు ఢిల్లీలో శనివారం జరిగిన కూటమి ఎన్నికల ప్రచార సభలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు పార్టీల మధ్య బలమైన మైత్రీ బంధానికి సూచనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఢిల్లీలో ఆప్, కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి పనిచేయాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలోని ఏడు లోక్ సభ నియోజకవర్గాల్లోనూ కూటమి అభ్యర్థులే గెలిచేలా కార్యకర్తలంతా కష్టపడి పనిచేయాలని సూచించారు.ఇదే వేదికగా ప్రధాని నరేంద్ర మోదీకి రాహుల్ మరోసారి సవాల్ విసిరారు. పదేళ్ల ఎన్డీఏ కూటమి పాలనపై, మోదీ సర్కారు తీసుకున్న నిర్ణయాలపై చర్చకు తాను సిద్ధమని చెప్పారు. మోదీ చర్చకు అంగీకరిస్తే ఎక్కడైనా సరే, ఎప్పుడైనా సరే తాను రెడీ అంటూ ఛాలెంజ్ చేశారు. ప్రధాని మోదీ కనుక చర్చకు వస్తే తాను క్రోనీ క్యాపిటలిజంపైన, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపైన, ద్రవ్యోల్బణం, నిరుద్యోగితపైన ప్రశ్నలు అడుగుతానని రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా చాందినీ చౌక్ లో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న వారికి రాహుల్ గాంధీ పలు ప్రశ్నలు సంధించారు. మోదీ సర్కారు మీకు చేసిందేంటని నిలదీశారు. జీఎస్టీ, నోట్ల రద్దు, ఇతరత్రా పన్నుల భారం మోపడం తప్ప మోదీ మీకోసం చేసిందేమీ లేదని వివరించారు. పదేళ్ల పాలనలో ఆయన కేవలం 22- 25 మంది బడా వ్యాపారవేత్తల కోసమే పనిచేశారని రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు.బిజెపి ఉత్తర ప్రదేశ్‌లో ఒక్క సీటు మాత్రమే గెలవబోతున్నదని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు

మిగతా 2లో

# సింగపూర్‌లో మరో కరోనా ఉపద్రవం!

**మే 5 - 11 మధ్య 25,900 కొత్త కేసులు నమోదు - అంతకుముందు వారంతో పోలిస్తే గణనీయంగాపెరిగిన కేసుల సంఖ్య - మరో నాలుగు వారాల్లో కేసుల సంఖ్య గరిష్ఠ స్థాయికి చేరొచ్చన్న ఆరోగ్య శాఖ మంత్రి తగినన్ని ఆసుపత్రి బెడ్స్ అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం - బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని ప్రజలకు సూచన**



**సింగపూర్‌లో :** సింగపూర్‌లో మరో కరోనా ఉపద్రవం మొదలైంది. మే 5 నుంచి 11 తేదీల మధ్య కొత్తగా 25,900 కేసులు వెలుగులోకి వచ్చాయని అక్కడి ఆరోగ్య శాఖ మంత్రి ఓంగ్ యే కుంగ్ తెలిపారు. ప్రజలు మాస్కులు ధరించాలని సూచించారు. "మనం మరో కొవిడ్ వేవ్ ప్రారంభంలో ఉన్నాం. కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. వచ్చే రెండు నుంచి నాలుగు వారాల్లో కేసుల సంఖ్య గరిష్ఠ స్థాయికి చేరుకుంటుంది" అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం, కొవిడ్ కారణంగా రోజూ ఆసుపత్రి పాలవుతున్న వారి సగటు సంఖ్య 250కి పెరిగింది. అంతకుమునుపు వారంలో ఇది 181గా ఉంది. ఐసీయూల్లో చికిత్స పొందుతున్న వారి సంఖ్య రెండు నుంచి మూడుకు పెరిగింది. మరోవైపు, అవసరమైన సందర్భాల్లో ఆసుపత్రి బెడ్లు అందుబాటులో ఉండేలా అక్కడి అధికారులు పలు చర్యలు తీసుకుంటున్నారు. అవకాశం ఉన్న సందర్భాల్లో ఆపరేషన్లను వాయిదా వేస్తున్నారు. మొబైల్ ఇన్‌పేషెంట్ కేర్ ద్వారా అనేక మందికి ఇళ్లల్లోనే చికిత్స అందిస్తున్నారు. కొవిడ్ బారిన పడే అవకాశం అధికంగా ఉన్న వృద్ధులు, ఇతరులు, అదనపు కొవిడ్ టీకా తీసుకోవాలని సింగపూర్ మంత్రి సూచించారు. గతంలో 12 నెలల్లో టీకా తీసుకోకపోతే మరో డోసు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం కేసుల సంఖ్య రెట్టింపైతే పేషెంట్ల సంఖ్య 500 లకు చేరుకుంటుందని ఆయన అన్నారు. ఈ పరిస్థితి తట్టుకునే సామర్థ్యం సింగపూర్ వ్యవస్థలకు ఉందని చెప్పారు. అయితే, ఆ తరువాత కేసుల సంఖ్య మళ్లీ రెట్టింపైతే మాత్రం ఆరోగ్య వ్యవస్థపై ఒత్తిడి విపరీతంగా పెరుగుతుందని హెచ్చరించారు. ప్రస్తుతానికి తాము ఎటువంటి సామాజిక ఆంక్షలు విధించలేదని తెలిపారు. గత్యంతరం లేకపోతేనే ఆంక్షలు విధిస్తామని పేర్కొన్నారు. రవాణా, సమాచార కేంద్రంగా ఉన్న సింగపూర్‌లో అన్ని దేశాలకంటే ముందుగా కరోనా వేవ్ మొదలవుతుందని మంత్రి తెలిపారు. దేశంలో కరోనా ఎండమిక్‌గా మారడంతో ఏటా ఒకటో రెండో వేవ్స్ రావడం తప్పదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జేఎన్.1, దాని ఉపజాతులైన కేపీ.1, కేపీ.2లు ప్రబలంగా ఉన్నాయి.

# తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు... పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**- బలహీనపడిన ఉపరితల ఆవర్తనం**
**- మూడ్రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు**
**- 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు**

ఛత్తీస్ గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు కొనసాగిన ఉపరితల ఆవర్తనం బలహీనపడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల మూడ్రోజుల్లో తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వివరించింది. నేడు కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని, అదే సమయంలో గరిష్ఠంగా 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. భద్రాద్రి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, నల్గొండ, ములుగు, పెద్దపల్లి, ఖమ్మం, మంచిర్యాల, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, యాదాద్రి, మహబూబాబాద్, నల్గొండ, జోగులాంబ గద్వాల్, హనుమకొండ, వరంగల్, వనపర్తి, నారాయణపేట, జనగామ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# తెలంగాణ కేబినెట్ భేటీకి షరతులతో ఈసీ గ్రీన్ సిగ్నల్..!

**- ఈసీ అనుమతి రాకపోవడంతో నిన్న వాయిదా పడిన క్యాబినెట్ భేటీ**
**- నేడు షరతులతో కూడిన అనుమతి ఇచ్చిన ఈసీ**
**- జూన్ 4 లోపు చేయాల్సిన అంశాలపైనే చర్చించాలని స్పష్టీకరణ**



**హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ క్యాబినెట్ సమావేశం నిన్న సాయంత్రం జరగాల్సి ఉండగా, ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో వాయిదా పడింది. అయితే, ఎట్టకేలకు ఈసీ నుంచి ఇవాళ అనుమతి రావడంతో రాష్ట్ర క్యాబినెట్ భేటీకి మార్గం సుగమమైంది. ఈసీ నుంచి అనుమతి రాకపోతే, మంత్రి వర్గ సహచరులతో కలిసి ఢిల్లీ వెళ్లి అనుమతి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి భావించారు. ఆ అవసరం లేకుండానే కేంద్ర ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించింది. అయితే, తెలంగాణ క్యాబినెట్ భేటీకి కొన్ని షరతులు విధించింది. జూన్ 4వ తేదీ లోపు నిర్వర్తించాల్సిన అత్యవసర పనులపై మాత్రమే ఈ సమావేశంలో చర్చించాలని ఈసీ స్పష్టం చేసింది. తెలంగాణ కేబినెట్ భేటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం.. కండీషన్స్ అప్లయ్ అంటోంది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఉమ్మడి రాజధాని, రైతు రుణమాఫీని వాయిదా వేయాలని కండీషన్ పెట్టింది. అత్యవసర విషయాలపై మాత్రమే చర్చించాలని సూచించింది. ఎన్నికల డ్యూటీలో ఉన్నవాళ్లు మంత్రివర్గ సమావేశానికి రావొద్దని చెప్పింది ఎలక్షన్ కమిషన్. తెలంగాణ కేబినెట్ భేటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం.. కండీషన్స్ అప్లయ్ అంటోంది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఉమ్మడి రాజధాని, రైతు రుణమాఫీని వాయిదా

మిగతా 2లో

# ఐదో విడత సార్వత్రిక ఎన్నికలకు సర్వం సిద్ధం

- దేశంలో ఈసారి 7 దశల్లో సార్వత్రిక ఎన్నికలు
- ఇప్పటివరకు 4 దశల్లో 379 లోక్ సభ స్థానాలకు పోలింగ్ పూర్తి
- మే 20న ఐదో విడత, మే 25న ఆరో విడత, జూన్ 1న ఏడో దశ పోలింగ్




**ఢిల్లీ:** దేశంలో ఈసారి సార్వత్రిక ఎన్నికలు మొత్తం 7 దశల్లో నిర్వహిస్తుండగా, ఇప్పటివరకు నాలుగు దశల పోలింగ్ పూర్తయింది. ఇటీవలే మే 13న నాలుగో దశ పోలింగ్ జరిగింది. ఇక, రేపు (మే 20) దేశంలో ఐదో దశ పోలింగ్ నిర్వహించనున్నారు. అందుకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఐదో విడతలో భాగంగా 6 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 49 లోక్ సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఉత్తరప్రదేశ్ లో 14, మహారాష్ట్రలో 13, పశ్చిమ బెంగాల్ లో 7, బీహార్ లో 5, ఒడిశాలో 5, ఝార్ఖండ్ లో 3, జమ్మూ కశ్మీర్ లో 1, లడఖ్ లో 1 లోక్ సభ స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఐదో విడత బరిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు కేంద్రమంత్రులు స్మృతి ఇరానీ, రాజ్ నాథ్ సింగ్, పియూష్ గోయల్, బీజేపీ అధికార రాజీవ్ ప్రతాప్ రూడీ, లోక్ జనశక్తి అధినేత చిరాగ్ పాశ్వాన్, ఒమర్ అబ్దుల్లా తదితర ప్రముఖులు పోటీ చేస్తున్నారు.


'మహాలక్ష్మి' పథకంపై కాంగ్రెస్ దృష్టి 2

# కాంగ్రెస్ అవినీతికి తల్లి- ప్రధాని మోదీ

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో పెట్టుబడులకు ముందు ఏ పారిశ్రామికవేత్త అయినా 50 సార్లు ఆలోచిస్తారని అన్నారు. 'కాంగ్రెస్ 'షెహజాదా' ఉపయోగిస్తున్న భాష ఆ పార్టీ పాలిత రాష్ట్రాల్లో పెట్టుబడులకు ముందు 50 సార్లు ఆలోచిస్తారు%ఢ% మావోయిస్ట్‌లు మాట్లాడే భాషను 'షెహజాదా' వాడుతూ, వినూత్న పద్ధతుల ద్వారా డబ్బును లాక్కుంటున్నారు' అని రాహుల్‌ను దృష్టిలో పెట్టుకుని మోడీ ఆరోపించారు.

'తమ షెహజాదా వాడుతున్న పరిశ్రమ వ్యతిరేక, పారిశ్రామికవేత్త వ్యతిరేక భాషతో ఏకీభవిస్తారా లేదా అన్నది కాంగ్రెస్, ఇండియా కూటమి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమాధానం ఇస్తారా అని సవాల్ విసురుతున్నాను' అని మోడీ చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కనీస సదుపాయాలు కల్పించలేదని, ఆ పార్టీ పూర్వపు ప్రభుత్వాల హయాంలో18 వేల గ్రామాల పరిస్థితి 18వ శతాబ్దంనాటిదిగా ఉందని మోడీ ఆరోపించారు.లోక్‌సభ ఎన్నికల ఐదో దశ ప్రచారంలో భాగంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బెంగాల్‌లో సుడిగాలి ప్రచారం చేశారు. బిష్ణుపూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. బెంగాల్‌లో అరాచక పాలన రాజ్యమేలుతోందని విమర్శించారు. మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని గెలిపించి టీఎంసీకి గట్టి బుద్ధి చెప్పాలని మోదీ పిలుపునిచ్చారు. పేదల కోసం కేంద్రం పంపించిన ఉచిత రేషన్‌ను తృణమూల్ నేతలు లూటీ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు మోదీ. కేంద్ర పథకాల పేర్లు మార్చి మమతా బెనర్జీ తన పథకాలని చెప్పుకుంటున్నారని విమర్శించారు.పురూలియాలో భారీ రోడ్‌షో నిర్వహించారు నరేంద్ర మోదీ. ఈ రోడ్‌షోకు భారీ సంఖ్యలో తరలివచ్చిన జనం అడుగడుగున ఘన స్వాగతం పలికారు. మోదీని చూసేందుకు జనం ఎగబడ్డారు.%పురూలియాలో ప్రచారం నిర్వహించిన మోదీ, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్ష నేతలు ఢిల్లీలో ఏసీలో కూర్చొని వ్యూహాలు వేస్తారని, జనం అశీస్సుల కోసం వచ్చానని మోదీ అన్నారు. ప్రతిపక్షాలు రిజర్వేషన్లను లాక్కోవాలని చూస్తున్నాయని ప్రధాని మోదీ చెప్పారు. బెంగాల్ టీఎంసీ కూడా వారికి అండగా నిలుస్తోంది. మీ రిజర్వేషన్‌ను దోచుకోవడానికి మీరు అనుమతిస్తారా? అన్ని ప్రశ్నించారు. ప్రజలు ఏ పార్టీకి ఓటు బ్యాంకు కాదన్నారు.ఎస్సీ,ఎస్టీ కుటుంబాల సోదరీమణులను టీఎంసీ ప్రభుత్వం మనుషులుగా పరిగణించడం లేదని ప్రధాని మోదీ విమర్శించారు. షేక్ షాజహాన్‌ను రక్షించినందుకు సందేశ్‌ఖలీ సోదరీమణులపై టీఎంసీ ప్రభుత్వం నిందలు వేస్తోంది. వారి పాత్రపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. సందేశ్‌ఖలీ సోదరీమణుల గురించి %ఒవీజ% ప్రజలు మాట్లాడే భాష, బెంగాల్‌లోని ప్రతి కుమార్తె వారి ఓట్లతో %ఒవీజ%ని నాశనం చేయడం ద్వారా సమాధానం ఇవ్వాలని మోదీ కోరారు. తల్లిని, మట్టిని, మనిషిని ఆదుకుంటామని టీఎంసీ అధికారంలోకి వచ్చింది. నేడు %ఒవీజ% తల్లిని, మట్టిని, మనుషులను మింగేస్తోంది. టిఎంసిపై బెంగాల్ మహిళల నమ్మకం పోయింది. సందేశ్‌ఖాలీలో చేసిన పాపం మొత్తం బెంగాల్‌లోని సోదరీమణులను ఆలోచించేలా చేసిందన్నారు మోదీ.

బాబా సాహెబ్ అంబేద్కర్ మత ప్రాతిపదికన రిజర్వేషన్లను వ్యతిరేకించారని మోదీ గుర్తు చేశారు. నేడు భారతదేశ కూటమి మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుతోంది. కర్ణాటకలో, ఈ ప్రజలు ముస్లింలకు %ాదీజ% కోటాలో రిజర్వేషన్లు ఇచ్చారు. ఈ కుట్రలో కాంగ్రెస్‌తో టీఎంసీ భుజం భుజం కలిపి నిలుస్తోందన్నారు మోదీ. మోదీకి, బీజేపీకి పురూలియా అంటే అపారమైన ప్రేమ. మోదీ ఓట్లు అడిగేందుకు రాలేదు, అందరి ఆశీర్వాదం కోసం వచ్చానని మోదీ ఏమోషనల్ అయ్యారు. అభివృద్ధి చెందిన భారతదేశానికి మీ ఆశీస్సులు కావాలి, స్వావలంబన భారతదేశానికి మీ ఆశీస్సులు కావాలని ప్రధాని మోదీ కోరారు.రాష్ట్రానికి వెళ్లి పెట్టుబడి పెడతారు? ఆ రాష్ట్రాల యువత ఏమవుతుంది? అంటూ ప్రశ్నించారు.

కాంగ్రెస్ లాంటి పార్టీలు మిమ్మల్ని ఏనాడూ పట్టించుకోలేదని ప్రధాని అన్నారు. ఇంతమంది 60 ఏళ్లుగా 'గరీబీ హఠావో' అనే తప్పుడు నినాదాన్ని ఇచ్చారు. 25 కోట్ల మంది పేదలను పేదరికం నుంచి బయటికి తీసుకొచ్చిన మోడీ.. కాంగ్రెస్ యువరాజు వయనాడ్ నుంచి పారిపోయి రాయ్ బరేలీకి వెళ్లి ఎన్నికల్లో పోటీ చేశారు. ఇది నా తల్లి సీటు అని అందరికీ చెబుతూ తిరుగుతున్నాడు. ఈ ఫ్యామిలీ ఓరియెంటెడ్ వ్యక్తులు పార్లమెంట్ సీట్లకు వీలునామా రాస్తున్నారు. ఇలాంటి కుటుంబ ఆధారిత పార్టీల నుంచి జారండ్‌ను కాపాడాలి.ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ తీరును ఎండగట్టారు. రాయబరేలిని 'వదలివేసిన' సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని ఆ లోక్‌సభ సీటుకు నామినేట్ చేయడాన్ని ప్రధాని మోదీ ఆక్షేపించారు. ఝూరండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఒక ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, 'ప్రచారం కోసం రాయబరేలికి (సోనియా గాంధీ) వెళ్లి, తన కుమారునివారికి అప్పగిస్తున్నానని చెప్పారు.

దీర్ఘ కాలం రాయబరేలిలో పని చేసిన పార్టీ కార్యకర్త ఒక్కరూ వారికి కనిపించలేదా?' అని అన్నారు. 'కొవిడ్ తరువాత ఆమె (సోనియా గాంధీ) ఒక్కసారి కూడా తన నియోజకవర్గాన్ని సందర్శించలేదు. ఇప్పుడు ఆమె తన తనయుని కోసం వోట్లు అడుగుతున్నారు. ఆ సీటును తమ కుటుంబ ఆస్తిగా వారు భావిస్తున్నారు' అని మోడీ విమర్శించారు. సోనియా గాంధీ తన పిల్లలు రాహుల్, ప్రియాంక వెంట ఉండగా తన పూర్వపు నియోజకవర్గం రాయబరేలిలో ఒక ఎన్నికల ర్యాలీలో శనివారం ప్రసంగించారు. తన కుమారుడు (రాహుల్ గాంధీ)ని రాయబరేలికి అప్పగిస్తున్నానని, 'అతను మిమ్మల్ని నిరాశ పరచడు' అని ఆమె చెప్పారు.రెండు లోక్‌సభ సీట్లకు పోటీ చేస్తున్నందుకు రాహుల్ గాంధీని ప్రధాని మోదీ విమర్శించారు.

# నా ఓటు ఆమ్ ఆద్మీ పార్టీకే: రాహుల్ గాంధీ

చెప్పారు. ఇండియా కూటమి అభ్యర్థి ఉజ్జ్వల్ రమణ్ సింగ్‌కు మద్దతుగా ప్రయాగ్‌రాజ్‌లో సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి) అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్‌తో కలసి సంయుక్త ఎన్నికల సభలో రాహుల్ ప్రసంగిస్తూ, '(ప్రధాని) నరేంద్ర మోదీ బిజెపి సీటు క్యోటో (వారణాసి) మాత్రమే గెలుస్తున్నారని మీరు విన్నారా' అని అడిగారు. వారణాసిని జపాన్‌లోని రమణీయ పట్టణం క్యోటోగా మారుస్తానని ప్రధాని నరేంద్ర మోదీ ఇంతకుముందు ప్రకటించారు.'రాజ్యాంగం పరిరక్షణ కోసమే పోరాటం. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ దానిపై దాడి చేస్తున్నాయి. ఏ శక్తీ రాజ్యాంగాన్ని చించి, పారేయజాలదని వాటికి చెప్పదలిచాను' అని రాహుల్ రాజ్యాంగం ప్రతి ఒకదానిని చూపుతూ ప్రకటించారు. కాంగ్రెస్ చేసిన వాగ్దానాలను రాహుల్ పునరుద్ఘాటించారు. పార్టీ అభ్యర్థికి వోటు వేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. రాహుల్‌కు ముందు అఖిలేశ్ ప్రసంగిస్తూ, బిజెపి ప్రజల జీవితాల వెంట, రాజ్యాంగం వెంట పడిందని ఆరోపించారు. 'కొవిడ్ వ్యాక్సిన్‌తో మన ప్రాణాలకు బిజెపి ముప్పు కలిగించింది. ఇప్పుడు ఆ పార్టీ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని అనుకుంటోంది' అని అఖిలేశ్ అన్నారు. ఉజ్జ్వల్ రమణ్ సింగ్ కాంగ్రెస్ టిక్కెట్‌పై అలహాబాద్ లోక్‌సభ సీటుకు పోటీ చేస్తున్నారు. ఆయన బిజెపి అభ్యర్థి నీరజ్ త్రిపాఠిపై పోటీ చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల ఆరవ దశలో ఈ నెల 25న అలహాబాద్‌లో పోలింగ్ జరగనున్నది.ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫూల్‌పూర్‌లో సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ హాజరైన సభలో తొక్కిసలాట జరిగింది.పలువురికి గాయాలయ్యాయి. సభకు వచ్చిన జనం ప్రయాగ్‌రాజ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి, ఫూల్‌పూర్‌లో ఎస్పీ అభ్యర్థి పోటీ చేస్తున్నారు. వీరిద్దరికీ మద్దతుగా ఉమ్మడి ఎన్నికల సభ నిర్వహించారు. ఎస్పీ అభ్యర్థి అమర్‌నాథ్ మౌర్యకు మద్దతుగా బహిరంగ సభ నిర్వహించేందుకు ఇద్దరు నేతలు వచ్చారు.

సభకు వచ్చే జనం వేదికకు దగ్గరగా వచ్చేందుకు ప్రయత్నం చేయడంతో తొక్కిసలాట జరిగింది.దాంతో సభా ప్రాంగణం నుంచి ఇద్దరు నేతలు వెళ్లిపోయారు. పార్టీ కార్యకర్తలు శాంతించాలని అఖిలేష్, రాహుల్ ఎంతగా అభ్యర్థించినా ఫలించలేదు. ఉత్సాహంగా ఉన్న జనాన్ని అదుపు చేసేందుకు పోలీస్‌లు, భద్రత సిబ్బంది నానా తంటాలు పడ్డారు. రాహుల్, అఖిలేష్ యాదవ్ ఇద్దరూ వేదికపై కొద్దిసేపు చర్చలు జరిపారు. పరిస్థితి అదుపు లోకి రాకపోవడంతో వారు సభా ప్రాంగణం నుంచి వెళ్లిపోయారు.

# PV Prabhakar Rao in Prime Minister Narendra Modi's Mind?



File Photo: PV Prabhakar Rao, son of former Prime Minister late PV Narasimha Rao, met Indian Prime Minister Narendra Modi as a politely



PV Prabhakar Rao, son of former Prime Minister late PV Narasimha Rao

## -Prime Minister Modi looks at PV Narsimha Rao's family-Possibility of PV Prabhakar Rao being given key responsibilities in BJP?-Modi recognized PV's contribution and services to the country

**TholiAksharam/Telanganaepresentative(P.Saidulu), May19:**Prime Minister Narendra Modi's attention has now shifted to pv narasimha rao's family as the current prime minister Mr. Narendra Modi has recognised his services with bharat ratna.The late former prime minister PV Narasimha Rao,who successfully led the congress minority coalition government successfully for five years,as prime minister his decision of implementing the new simplified economic policies in the country,made the country's reputation universal with the then finance minister Manmohan Singh. As the Chief Minister of Andhra Pradesh, late PV Narasimha Rao became controversial when he initiated the implementation of the Land Reforms Act keeping poor people in view.In 1977, former Prime Minister PV Narasimha Rao contested successfully as a Congress candidate from Hanumakonda Lok Sabha seat.Smt. Indira Gandhi's imposition of emergency led to the victory of the Janata government,and two-and-a-half years later mid-term elections were held in 1980.PV Prabhakar Rao son of the late former prime minister,along with his close friend Pingali Venkateswara Rao,worked for PV Narasimha Rao's victory in three elections, but were successful in two elections. Recognising the contribution of late PV Narasimha Rao, Prime Minister Narendra Modi recently announced the Bharat Ratna award to PV Narasimha Rao. As part of Prime Minister Narendra Modi's recent visit to Hyderabad, the family of late PV Narasimha Rao was given time and priority by Prime Minister Narendra Modi. In turn Prabhakar Rao representing the family felicitated him with respect. According to sources close to Rao, he is likely to be either a Rajya Sabha member by the central government or hand over key modalities on behalf of the BJP in the state. PV's fans say that there is a possibility that the PV family will certainly rejuvenate once again and come to the fore front politically once again by accepting the opportunity that will be available through Narendra Modi.

**Dr.Pastham Saidulu (Tholi Aksharam Editor)Cell No. .9441681291**

## 'మహాలక్ష్మి' పథకంపై కాంగ్రెస్ దృష్టి

**'6, 7 విడతల ఎన్నికల ముందు మహిళల ఆకర్షణే లక్ష్యం**

**40 లక్షలకుపైగా కరపత్రాలు పంపిణీకి యోచన**




న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో ఆరవ, ఏడవ విడత పోలింగ్‌కు ముందు మహిళలను విస్తృతంగా ఆకర్షించడంపై కాంగ్రెస్ మరింతగా దృష్టి కేంద్రీకరించింది. తమ ప్రతిపాదిత 'మహాలక్ష్మి' పథకానికి విస్తృత ప్రచారం లక్ష్యంగా పార్టీ 40 లక్షల పైచిలుకు కరపత్రాలు పంపిణీ చేయాలని యోచిస్తున్నట్లు, ఆ పథకం కింద పేద కుటుంబం నుంచి ఒక మహిళకు ఏటా లక్ష రూపాయలు ఇవ్వనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 'తీవ్ర సంక్షోభం' నేపథ్యంలో దేశంలోని మహిళలు క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, వారి కోసం పార్టీ ప్రతిపాదిత 'మహాలక్ష్మి పథకం' వారి జీవితాల మెరుగుదలకు దోహదం చేస్తుందని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ క్రితం వారం ఒక వీడియో సందేశంలో సూచించారు.

'పేద కుటుంబంలో ఒక మహిళకు ప్రతి ఏడాది మేము లక్ష రూపాయలు ఇవ్వగలమని కాంగ్రెస్ 'మహాలక్ష్మి' పథకం గ్యారంటీ ఇస్తోంది' అని ఆమె తన వీడియో సందేశంలో తెలిపారు. ఆరవ, ఏడవ దశలకు ముందు దేశవ్యాప్తంగా పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలలో 'మహాలక్ష్మి' పథకంపై ప్రధాన దృష్టితో కాంగ్రెస్ 40 లక్షలకు పైగా కరపత్రాలు పంపిణీ చేయనున్నదని ఆ వర్గాలు తెలియజేశాయి. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ శనివారం ఢిల్లీలో ఒక ర్యాలీలో ప్రసంగిస్తూ, ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురావడానికి పార్టీ ఉద్దేశించిన మహాలక్ష్మి పథకం గురించి ప్రస్తావించారు. జూలై 1న పేద మహిళలు తమ ఖాతాలను సరి చూసుకున్నప్పుడు 'మ్యాజిక్'గా రూ. 8500డిపాజిట్ అయినట్లు కనుగొంటారని రాహుల్ ఇంతకుముందు ఒక బహిరంగ సభలో చెప్పారు.ప్రతి నెల మొదటి తేదీన ఇది జరుగుతుందని ఆయన తెలిపారు. భారత్ జోడో యాత్ర, భారత్ జోడో న్యాయ్ యాత్ర సమయాల్లో పలువురు మహిళలు రాహుల్ గాంధీని కలుసుకుని తమ ఇబ్బందులను ఆయన దృష్టికి తెచ్చారని, ఆ తరువాత మహాలక్ష్మి పథకాన్ని కాంగ్రెస్ ప్రతిపాదించిందని పార్టీ వర్గాలు వివరించాయి. కాంగ్రెస్ వాగ్దానం చేసిన ఐదు ప్రధాన గ్యారంటీల్లో మహాలక్ష్మి ఒకటి. 'బేషరతు నగదు బదలీగా ప్రతి పేద భారతీయ కుటుంబానికి ఏటా లక్ష రూపాయలు ఇచ్చేందుకు మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించాలని కాంగ్రెస్ తీర్మానించింది. స్వల్ప ఆదాయ కుటుంబాలలోని పేదలను గుర్తిస్తారు' అని కాంగ్రెస్ మేనిఫెస్టో తెలిపింది. లోక్‌సభ ఎన్నికల్లో ఆరవ విడత పోలింగ్ ఈ నెల 25న, ఏడవ, ఆఖరి విడతపోలింగ్ జూన్ 1న జరగనున్నాయి. వోట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది.

## పంచన్ లామా ఎక్కడ ?



అమెరికాచైనా మధ్య మరోసారి ఉద్రిక్తతలు తలెత్తాయి. టిబెట్ ఆధ్యాత్మిక గురువు కావాల్సిన పంచన్ లామా ఆచూకీని బీజింగ్ ప్రకటించాలని వాషింగ్టన్ డిమాండ్ చేసింది. సురక్షితంగా ఉన్నాడా లేదా ? అన్న విషయాన్ని వెల్లడించాలని కోరింది. హిమాలయాల్లో పంచన్‌లామా అదృశ్యమై 29 ఏళ్లు పూర్తైన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యు మిల్లర్ ఈ వ్యాఖ్యలు చేశారు. " 11వ పంచన్ లామాగా ఎంపికైన బాలుడు గెధున్ చౌకీ నీమాను చైనా అపహరించి నేటికి 29 ఏళ్లు పూర్తయ్యాయి. ఆ చిన్నారి టిబెట్ బుద్ధిజానికి చాలా కీలక వ్యక్తి. కిడ్నాప్‌కు గురయ్యే నాటికి ఆ బాలుడి వయసు ఆరేళ్లు.నేటివరకు బాహ్య ప్రపంచానికి కనిపించలేదు. పంచన్ లామా వద్దకు ఎవరినీ వెళ్లనీయడం లేదు. ఆ స్థానంలో మరో బాలుడిని తీసుకొచ్చింది. పీఆర్‌సీ అధికారులు తక్షణమే గెధున్ ఆచూకీ వెల్లడించాలి. అతడి మానవ హక్కులను కాపాడాలి. తక్షణమే బేషరతుగా పంచన్ లామాను విడుదల చేయాలి." అని అమెరికా విదేశాంగ శాఖ డిమాండ్ చేసింది. దలైలామా 1995 మే 14న ఆరేళ్ల బాలుడైన గెధున్ చోకీ నీమా పేరును 11వ పంచన్ లామాగా ప్రకటించారు. దీంతో చైనా ఆగ్రహం కట్టలు దెంచుకొంది. సరిగ్గా మూడు రోజుల తరువాత చైనా సైన్యం ఆ బాలుడిని కిడ్నాప్ చేసింది. అప్పటి నుంచి అతడు ఎక్కడున్నాడో ఎవరికీ తెలియదు.

### ఖర్గే చెప్పినా బెంగాల్ సీఎంపై నా పోరు ఆగదు : అధీర్ రంజన్

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై మరోసారి కాంగ్రెస్ పార్టీ చీఫ్ అధీర్ రంజన్ చౌదరీ విమర్శలు చేశారు. తనను, కాంగ్రెస్ పార్టీని అంతం చేయాలనుకున్న ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురించి తాను సానుకూలంగా మాట్లాడలేనని వ్యాఖ్యానించారు. " ఆమె అవలంబిస్తున్న రాజకీయ విలువలను ప్రశ్నిస్తాను. ఆమె వ్యక్తిగత అజెండా కోసం కాంగ్రెస్ ఉపయోగపడాలని నేను అనుకోవడం లేదు. నా వ్యాఖ్యలను కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వ్యతిరేకించినా,
రాష్ట్రంలో క్షేత్రస్థాయిలోని కార్యకర్తల కోసం ఒక కాంగ్రెస్ నేతగా, ముఖ్యమంత్రి మమతకు వ్యతిరేకంగా మాట్లాడుతూనే ఉంటా " అని అధీర్ రంజన్ స్పష్టం చేశారు. అధీర్ రంజన్ వ్యాఖ్యలపై శనివారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. " మమతా బెనర్జీ కూటమి లోనే ఉన్నారు. ఇటీవల ఆమె కూటమి నేతృత్వంలో ఏర్పడే ప్రభుత్వంలో చేరుతానని తెలిపారు. అధీర్ రంజన్ పార్టీ కీలక నిర్ణయాలు తీసుకోలేరు. కీలక నిర్ణయాలను పార్టీ అధ్యక్షుడుగా, నేను , పార్టీ అధిష్ఠానం మాత్రమే తీసుకుంటుంది. తమ నిర్ణయాలను పాటించని వారు బయటకు వెళ్లిపోతారు" అని ఖర్గే స్పష్టం చేశారు.

## తెలంగాణ కేబినెట్ భేటీకి షరతులతో ఈసీ గ్రీన్ సిగ్నల్..!

వేయాలని కండీషన్ పెట్టింది. అత్యవసర విషయాలపై మాత్రమే చర్చించాలని సూచించింది. ఎన్నికల డ్యూటీలో ఉన్నవాళ్లు మంత్రివర్గ సమావేశానికి రావొద్దని చెప్పింది ఎలక్షన్ కమిషన్.తెలంగాణ మంత్రివర్గ సమావేశానికి ఎట్టకేలకు పచ్చజెండా ఊపింది ఎన్నికల సంఘం. మంత్రివర్గ సమావేశంలో కేవలం అత్యవసర విషయాలనే చర్చించాలని ఈసీ కండీషన్ పెట్టింది. ఎలక్షన్ డ్యూటీలో ఉన్నవాళ్లు ఈ మీటింగ్‌లో పాల్గొనకూడదని షరతు పెట్టింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు.. హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అంశాన్ని, రైతు రుణమాఫీ పథకాన్ని వాయిదా వేయాలని ఈసీ ఆదేశించింది. ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ అమలు చేసి తీరతానని సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రమంతా ప్రతిజ్ఞ చేస్తూ వచ్చిన విషయం తెలిసిందే. కానీ.. తాజాగా ఎన్నికల కమిషన్ పెట్టిన షరతుల ప్రకారం మంత్రివర్గంలో రైతు రుణమాఫీపై చర్చించే అవకాశం ప్రభుత్వానికి లేకుండా పోయింది.వాస్తవానికి లోక్ సభ పోలింగ్ తర్వాత మంత్రివర్గ సమావేశం పెట్టాలనుకుంది కాంగ్రెస్ సర్కార్. శనివారమే కేబినెట్ భేటీ జరగాల్సి ఉండగా.. ఈసీ ఊహించని షాక్ ఇచ్చింది. ఎలక్షన్ కోడ్ ఇంకా ముగియలేదనే కారణంతో ఎన్నికల కమిషన్ కేబినెట్ భేటీకి అనుమతివ్వలేదు. సోమవారం వరకు పర్మీషన్ కోసం ఎదురుచూస్తామని, లేదంటే మంత్రివర్గమే ఢిల్లీకి వెళ్లి ఈసీని కలుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.అంతలోపే ఈసీ షరతులతో కూడిన కేబినెట్ భేటీకి ఎలక్షన్ కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రైతు సంక్షేమం, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంట ప్రణాళిక, నిధుల సమీకరణ, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వంటి అంశాలపై చర్చించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. కానీ..ఈసీ షరతులతో ఈ అంశాలపై చర్చ ఉండబోదని స్పష్టమవుతోంది.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తొలి అక్షరం/తెలంగాణ ప్రతినిధి(పి. సైదులు),మే19:** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం మన్మథ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో 1994-95 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు,ఉపాధ్యాయులు ఆనందోత్సాహాలను పంచుకున్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో అప్పటి విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయులతో తమకున్న అనుబంధాన్ని, అనుభవాలను పంచుకున్నారు.వివిధ ప్రాంతాల్లో వివిధ ఉద్యోగాలు చేసే సహచారులంతా 30ఏళ్ల తరువాత తిరిగి ఒక్క చోట చేరి సందడి చేశారు.పూర్వ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేసి పాదాభివందనం చేశారు.సమ్మేళనానికి ముందు ఈ మధ్య కాలంలో మృతి చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రమేష్,సాయన్న,భూమేష్,వి కవిత,శ్రీ దేవి,జి కవిత,సురేష్,సేనాపతి,శ్రీలత,భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య కు నివాళులు



**తొలి అక్షరం/తెలంగాణ ప్రతినిధి(పి. సైదులు),మే19:** వామపక్ష ఉద్యమ నేత నిరాడంబరుడు పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన కుమార్,జిల్లా కమిటీ సభ్యులు డాకుర్ తిరుపతి, తొడసం శంభు,పట్టణ నాయకులు డి.పోశెట్టి,చందుల సాయికిరణ్,సంతోష్,కనక పవన్ లు పాల్గొన్నారు. ఈ సంద్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ మాట్లాడుతూ...పుచ్చలపల్లి సుందరయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడిగా, పార్లమెంటుకు సైతం సైకిల్ పై వెళ్ళి సాధారణ జీవితం గడిపి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. భూమి,భుక్తి,విముక్తి కోసం పోరాడి 10 లక్షల ఎకరాల భూములను పేదలకు సాధించిపెట్టిన గొప్ప విప్లవకారుడు అని కొనియాడారు.

## మొదటి ప్రాధాన్యత ఓటు బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలి

### -బిఆర్ఎస్ లీగల్ సెల్ జిల్లా నాయకులు రంగాపురం బాలకృష్ణ గౌడ్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే19:** ఈ నెల 27వ తేదీన జరగబోయే నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని లీగల్ సెల్ జిల్లా నాయకులు రంగాపురం బాలకృష్ణ గౌడ్ పేర్కొన్నారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక అని చెప్పుకునే కొంతమంది నాయకులు కేవలం తమ స్వార్థం కోసమే గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేశారని మండిపడ్డారు. కానీ అదే ప్రశ్నించే గొంతుక మరి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 5 నెలలైనా ప్రజలకు ఇచ్చిన హామీల్లో సరిగ్గా ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయకపోయినా ఒక మాట కూడా అనకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.అలాంటి వారు కేవలం పదవి,డబ్బుల కోసమే బిఆర్ఎస్ పార్టీని బధనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వగానే వారికి బానిసలా మారారని మల్లన్న తీరని చూస్తే అర్థమవుతుందని అన్నారు. అందువల్ల కేవలం చదువుకున్న మేధావులు కి మాత్రమే రాజ్యాంగం ఈ ఓటు హక్కు ను కల్పించిందన్నారు.పట్టభద్రులు అందరు ఆలోచించి సరైన నిర్ణయం తీసుకొని బిఆర్ఎస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా తీన్మార్ మల్లన్నని ఓడించి ఈ ఎన్నిక ద్వారా ఆయనకు బుద్ధి చెప్పాలని పట్టభద్రులని కోరారు.

## సుందరయ్య ఆశయాలను సాధించాలి

### వర్ధంతి సభలో డబ్బికార్




**తొలి అక్షరం/మిర్యాలగూడ,మే19:** పేదల కోసం నిరంతరం పోరాడిన పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ కోరారు.ఆదివారం సుందరయ్య 39 వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో సిపిఎం కార్యాలయం నుండి రాజీవ్ చౌక్ మీదుగా ఈదులగూడెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈదులగూడెం వద్ద ఉన్న సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దనిత కుటుంబంలో పుట్టినప్పటికీ పీడిత ప్రజల కోసం నిరంతరం పోరాడారని చెప్పారు.దున్నే వాడికి భూమి ఇవ్వాలని అనేక ఉద్యమాలు జరిపారని చెప్పారు. ఆయన చేసిన పోరాటాలు ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయని తెలిపారు.ఆయన చూపిన మార్గాన్ని నేటి కార్యకర్తలు నడుచుకోవాలని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జగదీష్ చంద్ర,రవి నాయక్,డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి,భవాండ్ల పాండు,రాగిరెడ్డి మంగా రెడ్డి,పరశు రాములు,శశిధర్ రెడ్డి,వరలక్ష్మి,తిరుపతి,రామ్మూర్తి,ఎండి అంజద్, ఆయూబ్,సీతారాములు,వినోద్ నాయక్, సత్యనారాయణ రావు,రొంది శ్రీనివాస్, సైదులు, అరుణ,పులమ్మా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యిష్టి యాగ శ్వష్ఠబ్ద మహోత్సవములు





**తొలి అక్షరం/తెలంగాణ ప్రతినిధి(పి. సైదులు),మే19:** పుణ్యక్షేత్రం యాదగిరి గుట్ట,నక్షత్ర వన వృక్ష క్షేత్రంలో వైశాఖ మాసం శుద్ధ ఏకాదశి ఆదివారం సామూహిక షష్టిపూర్తి మహోత్సవం నిర్వహించారు.ఇందులో భాగంగా మాహా యిష్టి యాగం,ధరణి శ్రీ ఫౌండేషన్ హైదరాబాద్ చైర్మన్ ముదుంబాయ్ వెంకటాచార్య వేద మందితులు విశ్వ శాంతి కోసం వారి ఆధ్వర్యంలో ఘనంగా యిష్టి యాగం నిర్వహించారు.ఆధ్యాత్మిక వేడుకలకు విశ్వక్షేన పుణ్యాహావచన పూజాధికాలనంతరం ముఖ్య అతిధిలుగా శ్రీశ్రీశ్రీ త్రిదండీ శ్రీమన్నారాయణ రామానుజ వ్రతధర జీయర్ స్వామి,వన నక్షత్ర వృక్ష స్థల యజమాని గట్టు రంగాచార్య,పండితులు రుత్విక్కుల వేద మంత్రాల మధ్య 9హోమగుండాలలో హోమ పూజాదికాలు ఇష్ట కార్య సిద్ధి కొరకై విద్య,ఉద్యోగ,వ్యాపార,వివాహ, ఆరోగ్య,కుటుంభంలో కలతలు,నవగ్రహ దోష,నర ఘోష సమస్యలతో ఈతి బాధల నివారణకై దంపతులు సఖ్యత,షష్ఠి పూర్తి చేసుకున్న దంపతులు సుమారు 260 మంది భక్తులు,మహిళలు పాల్గొన్నారు. యాగ ముఖ్య అతిధి శ్రీ వ్రత ధర జీయర్ స్వామి వారు అనుగ్రహ భాషణము చేశారు.శ్రీరామ జయ రామ జయ రామ అని భక్తులచే భజన చేయించారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ...దేవాది దేవుళ్ళు ఆది దంపతులు శ్రీ సీతా రాములు మానవ జన్మలో మానవాళికి ఒక దారి చూపించే విధంగా రామాయణ గ్రంథం ఉందని అన్నారు.లంకలో ఉన్న సీతమ్మ తల్లి ఒకే ఒక్క మాసం లోపు తన భర్త శ్రీ రాముడు రాకపోతే అగ్నిలో ఆహుతి అవుతానని ప్రతిజ్ఞ చేసిన మహా సాధ్వి అని కొనియాడారు.సీతమ్మ రాముల సత్య పాలన గురించి వివరించారు.అనంతరం ముఖ్య అతిధిగా గట్టు రంగాచార్య దేవి ఉపాసకులు మాట్లాడుతూ...విజయలక్ష్మి అమ్మవారికి ఉపాసన చేస్తూ హైదరాబాద్ నుండి తిరుమల వరకు కాలి నడకన వెళ్లారన్నారు.అలివేలు మంగ,శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకొని తిరిగి యాదగిరి గిరి ప్రదక్షిణ చేసి లక్ష్మీ నృసింహ స్వామి కళ్యాణం చేయించామని అన్నారు.ప్రకృతి జీవుడు మధ్య ఆర్తులైన నలుగురికి సహాయం చేసే విధంగా మానవుడు ఉండాలని చెప్పారు.చివరగా యాగ కర్త శ్రీ వెంకటాచార్య మాట్లాడుతూ..విఘ్న నివారణకై నక్షత్ర యిష్టి యాగంలో వారి వారి నక్షత్రాలు పై హోమాదిక పూజలు చేయించారు.అనంతరం శష్ట్యబ్ది దంపతులకు అవహృద స్నానం,అనంతరం యాగ హోమంలో పాల్గొన్నారు.దంపతులకు పట్టు వస్త్రాలతో మహాదా ఆశీర్వచనం జీయర్ స్వాములచే సన్మానం చేయించారు.అనంతరం అందరూ వన నక్షత్ర వృక్షాలకు నీరు పోసి దర్శనం చేసుకున్నారు.గోపూజలు చేయించారు.అనంతరం తీర్థ అన్న ప్రసాధముతో కార్యక్రమం ముగిసినది.

ఈ కార్యక్రమంలో ఋత్వికులు కృష్ణమాచార్య, మాధవాచార్య,రామాచార్య,రంగనాథ స్వామి శ్రీఖర్, వెంకటాచార్య,హరికృష్ణమాచార్య తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజులుగా గ్రామంలో కనిపించని కార్యదర్శి





**-గ్రామ సమస్యలు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నిస్తున్న గ్రామప్రజలు**

**-గ్రామ సమస్యలపై నిర్లక్ష్య ధోరణ**

**-ఉన్నతధికారులు చొరవ చూపి స్పందించాలి**

**-గ్రామానికి నీళ్లు వచ్చే విధంగా గ్రామ సమస్యని పరిష్కరించాలి**

**తొలిఅక్షరం/మరిపెడ,మే19:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో నెలరోజుల నుండి కార్యదర్శి గ్రామంలో విధులకు హాజరు కావడం లేదని గ్రామప్రజలు ఆరోపిస్తున్నారు.ఊర్లో ఉన్న మంచి నీళ్ల బావిలో చెప్పులు డబ్బాలు చెత్తాచెదారం పేరుకుపోయాయినా కూడా గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని గ్రామప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామపంచాయతీ సిబ్బందికి కార్యదర్శి కనీసం బ్లీచింగ్ కూడా వేయమని చెప్పడం లేదని అంటున్నారు.అసలు కార్యదర్శి ఊర్లోకి రాక నెల రోజులవుతుందని ఇలా ఐతే గ్రామ సమస్యలు ఎలా పరిష్కరిస్తారని గ్రామప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**గ్రామ సమస్యలపై నిర్లక్ష్య ధోరణ:**

ఎవరైనా గ్రామస్తులు మాకు నీళ్ల రావడం లేదని బావిలో బ్లీచింగ్ వేసి క్లీన్ చేయండి అంటే మీరు ఇంటి పన్ను కట్టారా అని భయపెడుతున్న కార్యదర్శి.ఏ సమస్య ఉన్న కార్యదర్శిని అడుగుదామని వెళితే మీరు ఇంటి పన్ను కట్టారా నీటి పన్ను కట్టారా కడితేనే నా దగ్గర రండి లేకపోతే నా దగ్గరికి అవసరం లేదని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్న కార్యదర్శి. గ్రామపంచాయతీ సిబ్బంది సైతం కార్యదర్శికి వంతపాడుతున్నారని విమర్శలు ఉన్నాయి.

**ఉన్నతధికారులు చొరవ చూపి స్పందించి నీళ్లు వచ్చే విధంగా కృషి చేయాలి:**

ఇప్పటికైనా ఉన్నతధికారులు స్పందించి నీళ్లు వచ్చే విధంగా చూడాలని గ్రామప్రజలు కోరుతున్నారు.భావిని శుభ్రం చేసి మంచినీరు తమ గ్రామానికి అందించగలని,బావిలో బ్లీచింగ్ వేసి శుభ్రం చేయించలని అంటున్నారు.ఈ సమస్యపై వెంటనే పై అధికారులు స్పందించి గ్రామ సమస్యని పరిష్కారం చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు జాగటి శ్రీనివాస్, గడ్డం జోగి రెడ్డి,కోట రమేష్ రెడ్డి,దొడ్డ జనార్దన్ రెడ్డి, మర్రి బిక్షం,సోమిరెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజానేత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం



### -సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే19:** పేద ప్రజల కోసం తన జీవితాన్నే అంకితం ఇచ్చిన ప్రజా నేత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ప్రతి ఒక్కరికి ఆదర్శం అని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అన్నారు.మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం లో ఆదివారం తెలంగాణ సాయుధ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్థూపం వద్ద సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను,సిపిఎం సీనియర్ నాయకుడు దొండేటి ఆనందరావు వారు మాట్లాడుతూ..పేద ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం ఇచ్చి పిల్లలు పుడితే స్వార్థం పెరుగుతుందని పిల్లలు లేకుండా ఆపరేషన్ చేయించుకున్న గొప్ప నాయకుడని కొనియాడారు. తనకున్న వేలాది ఎకరాలను పేద ప్రజలకు పంచిన ఘనుడని పార్లమెంటులో మొట్టమొదటి ప్రతిపక్ష లీడర్ గా ఉంటూ తన సైకిల్ పైనే పార్లమెంటు వెళ్లి ఎందరికో ఆదర్శంగా నిలిచాడని వారు అన్నారు.ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో సుందరయ్య ప్రజా సమస్యలపై ఎప్పుడు చర్చించటానికి సమయం అడిగిన ఎప్పుడూ సుందరయ్య తో మాట్లాడటానికి సమయం ఇచ్చేవారన్నారు.తెలంగాణలో వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి వేలాది ఎకరాలను పంచడంలో వేలాది గ్రామాలను రజాకార్ల నుండి విముక్తి కల్పించిన మహనీయుడని ఆయన కొనియాడారు.ఆ రోజుల్లో కులవేక్ష పోవాలని సహఫంక్తి భోజనాలు దళితుడు పెట్టి తన ఇంటి వద్ద ఉన్న బావి లీలను దళితులను ఆ రోజుల్లో తెచ్చుకోనిచ్చేవారు కాదు అయినా తన ఇంటి దగ్గరకు బావిలో నీళ్లను దళితుల బాబు నీళ్లు కలిపి ఎందరుకు ఆదర్శంగా నిలిచాడని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి దొడ్డ లింగస్వామి,పప్పుల ప్రసాద్,పప్పుల ఉపేందర్, మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి,రామన బోయిన రవి,రామన బోయిన వెంకటేశ్వర్లు,దొండేటి నిర్మల్ రావు,దొండేటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 2006-2007విద్యా సంత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**తొలి అక్షరం/దంతాలపల్లి,మే19:** దంతాలపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో 2006-2007 విద్యాసంత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు.విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు.అంతే కాక విద్యార్థులుగా చుదువుకున్న పాఠశాలలో వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.పద్దెనిమిది సంత్సరాలుగా కలుసుకోని తోటి విద్యార్థి మిత్రులను ఇలా కలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. జ్ఞాపకాలను,అనుభవాలను చెప్పుకుంటూ రోజు మొత్తము గడిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదనోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి,నర్సింహా రెడ్డి,బివి రావు,అలువాల రవి,సుధాకర్,కారునా సాగర్,అనంత లక్ష్మీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోపూర్వ విద్యార్థులు ఎస్కె నమాజ్, బి.రవి,జె.నగేష్, పంతం వెంకటలక్ష్మి,స్రవంతి,సుజాత, మహేశ్వరీ,వి.మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టండి




-యువతకు ఆదర్శప్రాయుడు తీన్మార్ మల్లన్న

-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**తొలి అక్షరం/తెలంగాణ బ్యూరో(సాంబ),మే19:** ప్రజా క్షేమం కోసం కృషిచేస్తూ ఉద్యమాల్లో పాల్గొని ప్రశ్నించే గొంతుకగా ప్రజల్లో నానుడిగా పేరొందిన తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్)కు పట్టం కట్టాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య పట్టబద్రులకు పిలుపు ఇచ్చారు.ఇల్లందు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు డానియల్ అధ్యక్షతన నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులుగా అయన పాల్గొని మాట్లాడుతూ..ఎలాంటి పదవులు లేనప్పుడే ప్రజాసంక్షేమం కోసం ప్రజల తరఫున మాట్లాడిన వ్యక్తి అని గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన వాటిని తట్టుకొని ప్రజల పక్షాన నిలిచిన ఏకైక వ్యక్తి తీన్మార్ మల్లన్నఅని అన్నారు.అలాంటి వ్యక్తిని మనం శాసనమండలికి పంపించినట్లయితే అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

నిశ్వర్ధకు నిలువుటద్దం "తీన్మార్ మల్లన్న":

మానుకోట జిల్లా పట్టబద్రుల ఉప ఎన్నిక జిల్లా ఇంచార్జ్ చిలువేరు సమ్మయ్య గౌడ్...మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి నిశ్వర్ధతకు నిలువుట్టదంగా తీన్మార్ మల్లన్న నిలిచడని మానుకోట జిల్లా పట్ట బద్రుల ఉప ఎన్నికల జిల్లా ఇన్చార్జి చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు.గ్రాడ్యుయేట్ సన్నాహక సమావేశం లో ముఖ్యంగా అతిథిగా పాల్గొని సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ తరఫున నిరుద్యోగుల సమస్యలపై పోరాడే మనిషి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని అన్నారు.గత ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన తట్టుకొని నిలబడి ప్రజల కొరకు ప్రజా సమస్యలపై పోరాడిన వ్యక్తి అని ఎంతోమంది పేద విద్యార్థులకు కొండంత అండగా ఉండి తన స్వంత డబ్బులతో ఉచిత కోచింగ్ సెంటర్స్ పెట్టి ఎంతో మంది పేద విద్యార్థులకు అండగా నిలబడిన వ్యక్తి ని మనం ఎమ్మెల్సీ గా గెలిపించుకుంటే పట్టభద్రులకు ప్రజలకు ఎంతో న్యాయం జరుగుతుందని,అంతేగాక దేశం లేనే ఏ రాజకీయ నాయకుడు తీసుకోలేని ఒక గొప్ప నిస్వార్ధ చారిత్రాత్మక నిర్ణయం తనకు ఉన్నటువంటి 2 కోట్ల ఆస్తిని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేపించి తన పదవి మీద తానే రైట్ టూ రీ కాల్ ని పెట్టుకొని ఒక కొత్త రాజకీయ ఒరవడికి తెరలేపిన ఒక అవినీతి రహిత రాజకీయ ఉద్యమ కారుడు అయిన తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీగా గేలిపించుకుంటే చట్టసభల్లో అట్టడుగు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగడమే కాకుండా వచ్చే భావితరాల రాజకీయాలకు బాట వేసే నాయకున్ని మనము గెలిపించుకున్నట్టు ఉంటుందన్నారు.నిస్వార్థమైన వ్యక్తి డబ్బు పై ఎలాంటి వ్యామోహం లేని వాడిని గ్రాడ్యుయేట్స్ సోదరులు వారి మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు,రమేష్ గౌడ్,విద్యాసాగర్,వెంకన్న, సత్యనారాయణ,నాగిరెడ్డి,వరలక్ష్మి,రామచందర్ పార్టీ కార్యదర్శులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దైవ తత్వాన్ని ప్రజల్లో పెంపొందించాలి





-ఏబీఏపీ జిల్లా నూతన అధ్యక్షుడు గుండగాని ఉప్పలయ్య

**తొలి అక్షరం/మరిపెడ,మే19:** ప్రతి ఒక్కరిలోనూ భగవంతుడు ఉన్నాడనే అయ్యప్ప తత్వాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని అఖిలభారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జిల్లా నూతన అధ్యక్షుడు గుండగాని ఉప్పలయ్య అన్నారు. ఆదివారం మరిపెడ పట్టణంలోని శ్రీరామాలయంలో ఏబిఏపి నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా ఆ సంఘ నూతన అధ్యక్షుడు గుండగాని ఉప్పలయ్య మాట్లాడుతూ..గత కొన్ని దశాబ్దాలుగా అయ్యప్ప అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సంఘం దేశవ్యాప్తంగా ఎన్నో సమాజ హిత కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు.ప్రతి సంవత్సరం మండల,మకరవిలుక్కు సమయాల్లో కేరళ రాష్ట్రంలో అయ్యప్ప దర్శనానికి వచ్చే భక్తుల కోసం నిత్యం అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతుందని గుర్తు చేశారు.కరోనా సమయంలోనూ ఏబీవీపీ ఆధ్వర్యంలో కరోనా ఔషధాన్ని ప్రజలకు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరిలో దైవత్వాన్ని చూడడమే అయ్యప్ప తత్వమన్నారు.అయ్యప్ప ప్రభావాన్ని పెంచేందుకు నూతన కార్యవర్గం కృషి చేస్తుందని పేర్కొన్నారు.నూతన కార్యవర్గ ఎన్నికల పరిశీలకులుగా తమిళనాడు రాష్ట్ర ఏబీఏపీ కోశాధికారి వెంకటేశన్, ఖమ్మం జిల్లా కోశాధికారి కోటేశ్వరరావు వ్యవహరించగా మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా గుండగాని సుందర్,కార్యదర్శిగా బందికట్ల శ్రీనివాసచారి, కోశాధికారిగా బెల్లంకొండ శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ రాష్ట్ర కార్యదర్శి పుల్లంరాజు,సత్య శ్రీనివాస్,చిత్తలూరి చంద్రయ్య, మామిడాల మునేష్గుండగాని స్టాలిన్,సంపత్, మద్దోజు నరేష్,వెంకటనారాయణ,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య




-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్

**తొలి అక్షరం/తెలంగాణ బ్యూరో(సాంబ),మే19:** పేద ,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అనీ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు, బొల్లం అశోక్ అన్నారు.ఆదివారం సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి సభ జరిగింది.ఈ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అశోక్ పాల్గొని మాట్లాడుతూ...పీడిత ప్రజల ఆశాజ్యోతి దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత నిస్వార్ధంగా పార్టీ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని పారు కొనియాడారు.ఆ రోజుల్లోనే ధనిక కుటుంబంలో జన్మించిన సుందరయ్య పీడిత ప్రజల కోసం వ్యవసాయ కూలీలకు సన్నా చిన్న కారు రైతుల కోసం అనేక పోరాటాలు నిర్వహించి దున్నేవాడికి భూమి దక్కాలని వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు చెల్లించాలని వారి పేదలను కలుపుకొని అనేక పోరాటాలు చేశారు.పిల్లలు ఉంటే సమాజానికి సేవ చేయలేమని భావించిన ఆయన భార్య లీలావతికి కుటుంబ నియంత్రణ చేయించి సమాజ సేవలు అందించిన గొప్ప ఆదర్శ దంపతులు సుందరయ్య అని వారి సందర్భంగా గుర్తు చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం హర్నిశలు పాటుపడుతూ,తాను నమ్మిన సిద్ధాంతాలకు చివరి వరకు కట్టుబడ్డ మహనీయుడు సుందరయ్య అని వారు తెలిపారు.మార్క్సిస్టు సైదాంతిక భావాజాలంగల నేతగా ఆయన ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.సుందరయ్య జీవితం ఆదర్శవంతమైనదనీ ఈ తరం నేతలు ఆయనను మార్గదర్శకంగా తీసుకోవాలనీ అన్నారు.పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ కార్యకర్తలు నిత్యం ప్రజలతో ఉండి వాటిని ఎండ గడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలనీ వారు కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు దోనకదుర్గయ్య, తాళ్ల వెంకటేశ్వర్లు,పున్నం సారయ్య, జంజిరాల శంకర్,కొండ రాము,తిమ్మిడి రవి తదితరులు పాల్గొన్నారు

# కొత్త క్రిమినల్ చట్టాలకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌పై రేపే విచారణ

న్యూఢిల్లీ: కొత్తగా చేసిన మూడు చట్టాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ ను మే 20న విచారించనున్నది. ఆ మూడు కొత్త చట్టాలను పాత చట్టాలలోని 'లోపాలు, వ్యత్యాసాలు' కారణంగా చేశారు. న్యాయమూర్తులు బేలా ఎం. త్రివేది, పంకజ్ మిథల్ తో కూడిన వెకేషన్ బెంచ్ ఈ పిటిషన్ పై విచారణ చేయనున్నది.లోక్ సభ డిసెంబర్ 21న మూడు కీలక చట్టాలు- భారతీయ న్యాయ(రెండోది) సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష(రెండోది), భారతీయ సాక్ష్య(రెండోది) బిల్లు ఆమోదించారు.

కాగా ఈ మూడు బిల్లులకు డిసెంబర్ 25న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపింది.ఈ మూడు కొత్త చట్టాలు.. ఇండియన్ పెనల్ కోడ్(ఐపిసి), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్(సిఆర్ పిసి), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో రానున్నాయి. అయితే కొత్త చట్టాలపై స్టే కోరుతూ అడ్వొకేట్ విశాల్ తివారి పిల్ దాఖలు



చేశారు.

పార్లమెంటులో ఎలాంటి చర్చ జరుపకుండానే ఆ కొత్త చట్టాలను తీసుకొచ్చారని, చాలా మంది ప్రతిపక్ష సభ్యులు సస్పెన్షన్లో ఉండగా వాటిని తెచ్చారని పేర్కొన్నారు. కొత్త చట్టాలపై నిపుణుల కమిటీని ఏర్పాటు చేసేలా ఆదేశాలివ్వాలని కూడా ఆయన కోర్టును కోరారు. కొత్త మూడు చట్టాలు రాక్షస చట్టాలని, భారత ప్రజల ప్రాథమిక హక్కులను హరించేవని తన పిటిషన్ లో పేర్కొన్నారు. బ్రిటిష్ వలస చట్టాలే ఓ వ్యక్తిని గరిష్ఠంగా 15 రోజుల వరకు పోలీస్ కస్టడీకి అప్పగించేదని, కానీ ఈ కొత్త చట్టాలు 90 రోజుల వరకు పోలీస్ కస్టడీకి పొడగించేలా ఉన్నాయని తెలిపారు.

## నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయన్న



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,మే19:** తొర్రూర్ మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక స్థాయి సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ.. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన రాకేష్ రెడ్డిని మొదట ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. నిరుద్యోగ సమస్యలపై శాసనమండలిలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించాలని పట్టభద్రులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తారని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది.ఎన్నికలో నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒక బ్లాక్ మెయిలర్ అతన్ని పట్టభద్రులు ఎవరు నమ్మే పరిస్థితి లో లేరన్నారు.కావున మన పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలుపించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,వివిధ మండలాల నుండి మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు,పట్టభద్రులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జన్న పేటలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

-మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే19:** నర్సింహులపేట మండలం లో బొజ్జన్నపేట గ్రామములో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో గ్రామంలోని గ్రామ శాఖ అధ్యక్షులు గాడిపల్లి శ్రీను అధ్యక్షతన గ్రామాములో ఇల్లు ఇల్లు తిరిగి ఆదివారం మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్న కు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ.. వామపక్షాలు మేధావులు బలపరిచిన అభ్యర్థి నిరుద్యోగుల గొంతుక తీన్మార్ మల్లన్న ను గెలిపించి ప్రజా గొంతుక ను చట్ట సభలోకి పంపాలని కోరారు.

ఈ కార్యక్రమములో మండల సీనియర్ నాయకులు, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెల శ్రీనివాసరావు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సతీష్ గౌడ్,నర్సింహులపేట యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖా అధ్యక్షులు యాకన్న, బొజ్జన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు సురేష్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూత్ అధ్యక్షునిగా రెమడాల సతీష్ ఎన్నిక



**తొలి అక్షరం/మిర్యాలగూడ,మే19:** వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో అంబేద్కర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షునిగా రెమడాల సతీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షుడు పుట్టల మాదేశ్,ప్రధాన కార్యదర్శి వల్లమల్ల పరమేష్, కార్యదర్శి ఈటా నాగరాజు,కోశాధికారి జేరిపోతుల తిరుమలేష్ గా నియమితులయ్యారు.అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా యూత్ కమిటీ అధ్యక్షులు రెమడాల సతీష్ మాట్లాడుతూ...అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తానన్నారు.ఎలాంటి సమస్యలు వచ్చినా అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులతో కలిసి పనిచేస్తానని తెలిపారు.యూత్ కమిటీకి అన్నివేళలా అందుబాటులో ఉంటానన్నారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రెమడాల పరుశరాములు,రెమడాల బిక్షం,జేరిపోతుల యాదగిరి,జేరిపోతుల చంటి,రెమడాల కరుణాకర్, జేరిపోతుల సురేందర్,రెమడాల ప్రవీణ్,వల్లమల్ల ఎల్లయ్య,వల్లమల్ల బాలస్వామి,జేరిపోతుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రింగ్ ...ట్రింగ్ ...



**తొలి అక్షరం/తెలంగాణ బ్యూరో(సాంబ),మే19:**

చరవాణి, కరవాణి, సెల్‌ఫోన్, మొబైల్‌ఫోన్
ఏపేరున పిలిచినా పలికే సాధనమిది
మారుమూల మనుషులతో మాటకలుపుతుంది
పల్లె, పట్నం, దేశం తనకు ఎల్లలు లేవంది
దూరాలను దరిజేర్చే దివ్యమైన పరికరం
దగ్గరలను దూరం చేస్తున్నదిది చేదు నిజం
అవలివారు, ఇవలివారు - చేతిలో చెరో ఫోను
కన్నెత్తి చూసేది లేదు, పన్నెత్తి మాటాడేది లేదు
బంధాలు, బాంధవ్యాలు మనకెంతో ముద్దు
ప్రాణంలేని పరికరానికి బందీ కావద్దు..!

-శ్యామ్ తెన్నేటి (హైదరాబాద్)

# ఐదో దశ పోలింగ్.. 49 స్థానాల్లో ఎన్నికలు.. బరిలో రాహుల్, రాజ్‌నాథ్, స్మృతిఇరానీ



లోక్‌సభ ఎన్నికల ఐదవ దశకు సోమవారం (మే 20) ఓటింగ్ జరగనుంది. ఈ దశలో ఎనిమిది రాష్ట్రాల్లోని 49 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఐదో దశలో 695 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల ఐదో దశ పోలింగ్‌లో హేమాహేమీలు బరిలో ఉన్నారు. రాహుల్‌గాంధీ, రాజ్‌నాథ్ సింగ్, స్మృతి ఇరానీ, పియూష్ గోయల్, ఒమర్ అబ్దుల్లా లాంటి నేతలు ఎన్నికల బరిలో ఉన్నారు.
%వాశీని ాఖుఎష్టు జుశ్రీవష్‌ఱశీఅ%: ఐదో దశ పోలింగ్.. 49 స్థానాల్లో ఎన్నికలు.. బరిలో రాహుల్, రాజ్‌నాథ్, స్మృతిఇరానీ
లోక్‌సభ ఎన్నికల ఐదవ దశకు సోమవారం (మే 20) ఓటింగ్ జరగనుంది. ఈ దశలో ఎనిమిది రాష్ట్రాల్లోని 49 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఐదో దశలో 695 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల ఐదో దశ పోలింగ్‌లో హేమాహేమీలు బరిలో ఉన్నారు. రాహుల్‌గాంధీ, రాజ్‌నాథ్ సింగ్, స్మృతి ఇరానీ, పియూష్ గోయల్, ఒమర్ అబ్దుల్లా లాంటి నేతలు ఎన్నికల బరిలో ఉన్నారు.
లోక్‌సభ ఐదో దశ ఎన్నికల పోలింగ్‌కు ఈసీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సోమవారం ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 లోక్‌సభ సీట్లకు పోలింగ్ జరుగుతుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ లోని రాయ్‌బరేలి నుంచి బరిలో ఉన్నారు. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లక్నో నుంచి పోటీ చేస్తున్నారు. ముంబై నార్త్ సీటు నుంచి కేంద్రమంత్రులు పీయూష్ గోయెల్, అమేథీ నుంచి స్మృతి ఇరానీ పోటీ చేస్తున్నారు. జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లా స్థానం కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అక్కడ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ అగ్రనేత ఒమర్ అబ్దుల్లా సహా మొత్తం 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇక మిగిలిన వారిలో సజ్జాద్ గని లోన్, సాధ్వి నిరంజన్ జ్యోతి, లల్లూ సింగ్, కరణ్ భూషణ్ సింగ్, కీర్తి వర్ధన్ సింగ్ తదితరులు ఉన్నారు.ఐదో విడతలో ఉత్తరప్రదేశ్‌లో 14, మహారాష్ట్రలో 13, బెంగాల్ లో 7 స్థానాలు, బీహార్‌లో 5, ఒడిశాలో 5, జారండ్‌లో 3, జమ్ముకశ్మీర్, లడఖ్ లలో ఒక్కో స్థానంలో పోలింగ్ జరుగుతుంది. ఇప్పటికే సగానికి పైగా లోక్‌సభ స్థానాల్లో పోలింగ్ పూర్తయ్యింది. ఉత్తరప్రదేశ్, బిహార్‌లో బీజేపీ , ఇండియా కూటమి మధ్య పలు స్థానాల్లో టఫ్ ఫైట్ ఉంది. 2024 పార్లమెంట్ ఎన్నికలను కేంద్రం ఎన్నికల సంఘం మొత్తం ఏడు దశల్లో నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ఇప్పటికే మొత్తం నాలుగు దశల పోలింగ్ పూర్తయ్యింది. ఐదో దశలో మొత్తం 659 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు సమస్యాత్మక ప్రాంతాల్లో ఈసీ భారీ ఏర్పాట్లు చేస్తోంది. అదనపు బలగాలను పోలింగ్ కేంద్రాల దగ్గరకు తరలించారు. పోలింగ్ సందర్భంగా బెంగాల్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అక్కడ ఏడు లోక్‌సభ స్థానాల్లో ఓటింగ్ జరగనుంది. వాటిలోని 57% పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవని గుర్తించారు. ఘర్షణలను నివారించేందుకు ఈసీ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసింది. మరోవైపు ఒడిశాలో 35 అసెంబ్లీ స్థానాలకు కూడా పోలింగ్ జరుగుతుంది.

## ఐదోవ దశలో అదృష్టాన్ని పరీక్షించుకోనున్న.. 227 మంది కోటీశ్వరులైన అభ్యర్థులు



లోక్‌సభ ఎన్నికల ఐదవ దశకు సోమవారం (మే 20) ఓటింగ్ జరగనుంది. ఈ దశలో ఎనిమిది రాష్ట్రాల్లోని 49 స్థానాలకు పోలింగ్ నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఐదో దశలో 695 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన అఫిడవిట్‌లో కోట్లాది ఆస్తులు ఉన్నట్లు ప్రకటించిన అభ్యర్థులు చాలా మంది ఉన్నారు.
లోక్‌సభ ఎన్నికల ఐదవ దశకు సోమవారం (మే 20) ఓటింగ్ జరగనుంది. ఈ దశలో ఎనిమిది రాష్ట్రాల్లోని 49 స్థానాలకు పోలింగ్ నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఐదో దశలో 695 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో ఎన్నికల కమిషన్‌కు ఇచ్చిన అఫిడవిట్‌లో కోట్లాది ఆస్తులు ఉన్నట్లు ప్రకటించిన అభ్యర్థులు చాలా మంది ఉన్నారు. అలాంటి అభ్యర్థుల గురించి తెలుసుకుందాం.ఐదో దశలో 695 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని ఎన్నికల సంఘం తెలిపింది. వీరిలో 227 మంది అభ్యర్థులు కోటీశ్వరులే. ఐదో దశలో పోటీ చేసే ఒక్కో అభ్యర్థి సగటు ఆస్తులు రూ.3.56 కోట్లు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మొత్తం 10 మంది అభ్యర్థులు కోటీశ్వరులే. ఇది కాకుండా శివసేనకు చెందిన 6 మంది అభ్యర్థులు, ఆర్జేడీకి చెందిన నలుగురు అభ్యర్థులు కోటీశ్వరులు.
పీయూష్ గోయల్: కేంద్ర మంత్రి, బీజేపీ నేత పీయూష్ గోయల్ ఈసారి ముంబై నార్త్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఎన్నికల అఫిడవిట్‌లో ఆయనకు రూ.110 కోట్ల ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయన తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి భూషణ్ పాటిల్‌తో పీయూష్ గోయల్ తలపడుతున్నారు.
అనురాగ్ శర్మ: ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ లోక్‌సభ స్థానం నుండి అనురాగ్ శర్మకు బీజేపీ టిక్కెట్ ఇచ్చింది. అతను శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ ప్రైవేట్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయన అఫిడవిట్ ప్రకారం మొత్తం ఆస్తులు రూ.212 కోట్లు. ఆయన చరాస్తుల విలువ రూ.95 కోట్లు కాగా, స్థిరాస్తుల విలువ రూ.116 కోట్లకు పైగా ఉంది.
నీలేష్ భగవాన్ సాంబరే: మహారాష్ట్రలోని భివాండి లోక్‌సభ స్థానం నుంచి నీలేష్ భగవాన్ సాంబరే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. సంభారే ఆస్తుల విలువ రూ.116 కోట్లు. ఇందులో రూ.32.7 కోట్ల విలువైన చరాస్తులు, సుమారు రూ.83.3 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి.
సురేష్ గోపీనాథ్ మవాత్రే: ఎన్సీపీ (శరద్ పవార్) వర్గం భివాండి లోక్‌సభ స్థానం నుంచి సురేష్ గోపీనాథ్ మవాత్రేకు టికెట్ ఇచ్చింది. ఆయనకు రూ.107 కోట్ల ఆస్తులున్నాయి. అయితే, మవాత్రేకు కూడా 75 కోట్ల రూపాయల అప్పులు ఉన్నట్లు ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొన్నారు.
కృష్ణ నంద్ త్రిపాఠి: చత్రా స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ కృష్ణ నంద్ త్రిపాఠీని బరిలోకి దింపింది. ఆయనకు 70 కోట్ల ఆస్తులు ఉన్నట్లు ప్రకటించారు.
%ూణ=% ప్రకారం, 40 మంది బిజెపి అభ్యర్థులలో కనీసం 36 మంది తమ ఆస్తుల విలువ కోట్లను ప్రకటించారు. 18 మంది కాంగ్రెస్ అభ్యర్థుల్లో 15 మందికి కోటి రూపాయలకు పైగా ఆస్తులున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల ఐదవ దశకు మే 20 (సోమవారం) పోలింగ్ జరగనుంది. ఈ దశలో 6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 49 స్థానాలకు పోలింగ్ జరగనుంది.

## వామ్మో..! చెప్పుల వ్యాపారులపై ఐటీశాఖ దాడులు.. మంచం, కుర్చీ, బల్ల.. ఎక్కడ చూసినా రూ.500 నోట్ల కట్టలే..100కోట్లకు పైగానే..



దాదాపు 5 గంటల పాటు సాగిన ఈ సోదాల్లో ఆదాయపు పన్ను శాఖ బృందం షోరూమ్‌లోని ప్రతి మూలను సోదా చేసింది. దీంతో పాటు చెప్పుల వ్యాపారికి చెందిన పలు ప్రాంతాల్లో ఐటీ బృందం తనిఖీలు చేసింది. ఇంత భారీ పన్ను ఎగవేత అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. చెప్పుల వ్యాపారులపై జరిగిన ఈ దాడి నగరంలో కలకలం సృష్టించింది.ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ఆదాయపు పన్ను శాఖ భారీ చర్యలు చేపట్టింది. ఆగ్రా నగరంలోని ముగ్గురు చెప్పుల వ్యాపారుల స్థలాలు, సంస్థలపై అకస్మిక తనిఖీలు చేపట్టింది. ఐటీ శాఖ సోదాల్లో లెక్కకు మిక్కిలి ఆస్తులు లభ్యమయ్యాయి. ఇప్పటి వరకు రూ.40 కోట్ల నగదు దొరికిందని, మిగిలిన నగదును లెక్కిస్తున్నామని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. దాడి సమయంలో షూ వ్యాపారి ఇంట్లో నోట్ల కుప్పలు గుర్తించినట్టుగా తెలిసింది. అందిన సమాచారం మేరకు ఆదాయపు పన్ను శాఖ దాడులు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. పూర్తి వివరాల్లోకి వెళితే%ఆగ్రాలోని ఎంజీరోడ్‌కు చెందిన బీకే షూష్, ధక్రాన్‌కు చెందిన మన్షు ఫుట్‌వేర్, ఆసుఫోటిడా మండికి చెందిన హర్మిలాప్ ట్రేడర్స్‌పై ఆదాయపు పన్నుశాఖ శనివారం దాడులు జరిపింది. ఐటీ సోదాల్లో నగదుతో పాటు ల్యాప్‌టాప్, మొబైల్, పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. భూమి, బంగారంపై పెట్టుబడులకు సంబంధించిన పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. అల్మారాలు, షూ బాక్స్‌లు, మంచాల్లో కరెన్సీ నోట్ల కట్టలు కనిపించాయి. రాత్రి 2 గంటల సమయంలో నోట్లు లెక్కించే యంత్రాలు వేడెక్కడంతో ఇతర యంత్రాలను రప్పించారు. 100 కోట్లకు పైగా అప్రకటిత ఆదాయాన్ని సరెండర్ చేసే అవకాశం ఉందని ఆదాయపు పన్ను శాఖ అధికారులు వెల్లడించారు.చెప్పుల వ్యాపారులు ఆదాయపు పన్ను ఎగవేస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి ఆదాయపు పన్ను శాఖకు సమాచారం అందింది. పక్కా సమాచారం మేరకు అధికారులు దాడులకు దిగారు. స్వాధీనం చేసుకున్న నగదు ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. బెడ్ మొత్తం రూ.500 నోట్ల వేల కట్టలతో నిండిపోవడం ఫోటోలో కనిపిస్తోంది.

## పోలింగ్ శాతానికి ప్రభుత్వ వ్యతిరేకతకు సంబంధం ఉందా? గతానుభవాలు ఏం చెబుతున్నాయి?



పోలింగ్ శాతానికి ప్రభుత్వ వ్యతిరేకతకు సంబంధం ఉందా? గతానుభవాలు ఏం చెబుతున్నాయి?

దేశంలో మండిపోతున్న ఎండవేడిని మించి వాడివేడిగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సంరంభంలో అందరి దృష్టి పోలింగ్ శాతంపైనే ఉంది. పోలింగ్ శాతానికి, ఫలితాలకు లంకె పెడుతూ విశ్లేషణలు సాగుతున్నాయి. పోలింగ్ శాతం పెరిగితే ప్రభుత్వ వ్యతిరేకతకు సంకేతమని కొందరు చెబుతుంటారు.
దేశంలో మండిపోతున్న ఎండవేడిని మించి వాడివేడిగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సంరంభంలో అందరి దృష్టి పోలింగ్ శాతంపైనే ఉంది. పోలింగ్ శాతానికి, ఫలితాలకు లంకె పెడుతూ విశ్లేషణలు సాగుతున్నాయి. పోలింగ్ శాతం పెరిగితే ప్రభుత్వ వ్యతిరేకతకు సంకేతమని కొందరు చెబుతుంటారు.
కొందరేమో ఓటర్లు ప్రదర్శించే నిరాసక్తత కూడా ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనమని సూత్రీకరిస్తుంటారు. ఈ విశ్లేషణలకు తగ్గట్టే కొన్ని ఫలితాలు కూడా ఉదాహరణలుగా కనిపిస్తున్నాయి.
దంతా ఇప్పుడు ఎందుకంటే.. దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల పర్వంలో ఇప్పటి వరకు జరిగిన 4 దశల్లో నమోదైన పోలింగ్ శాతం గతం కంటే తక్కువగా ఉండడం, పట్టణ ప్రాంతాల్లో ఓటర్లు ఎన్నికల ప్రక్రియపై మరీ నిరాసక్తత ప్రదర్శించడం సరికొత్త చర్చకు కారణమయ్యాయి. తొలి 4 విడతల్లో 66.95 శాతం పోలింగ్ నమోదైంది. ఇది 2019తో పోల్చితే స్వల్పంగా తక్కువ. గత లోక్‌సభ ఎన్నికల్లో 69 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 543 నియోజకవర్గాల్లో దాదాపు 70 శాతం నియోజకవర్గాల్లో పోలింగ్ పూర్తయింది. మిగతా 3 విడతల్లో ఇంకో 163 నియోజకవర్గాలు మాత్రమే మిగిలున్నాయి.
తక్కువ పోలింగ్ శాతం నమోదవుతున్న రాష్ట్రాల్లో బిహార్, ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్ ఉన్నాయి. అందుకే కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ శాతం పెంచేందుకు పెద్ద ఎత్తున క్యాంపెయిన్ ప్రారంభించింది. ఇకపై జరగబోయే మిగతా 3 విడతల్లోనైనా భారీగా పోలింగ్ శాతం నమోదయ్యేలా చూడాలని ప్రయత్నాలు చేస్తోంది. మరో వైపు పశ్చిమ బెంగాల్, అస్సాం, చత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల్లో భారీగా పోలింగ్ శాతం నమోదవుతోంది.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే సంతృప్తికరమైన పోలింగ్ శాతం నమోదు కాలేదు. 1951-52 నాటికి దేశంలో ఉన్న మొత్తం 17,32,13,635 మంది ఓటర్లలో 8,86,12,171 మంది మాత్రమే పార్లమెంటుకు జరిగిన మొదటి ఎన్నికలలో ఓటు వేశారు. అంటే 51.15 శాతం మంది ఓట్లు వేశారు. దేశ మొదటి ప్రధాన ఎన్నికల కమీషనర్ సుకుమార్ సేన్ ఈ పోలింగ్ శాతంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సమాజంలో దాదాపు సగం మంది ఓటింగ్‌కు దూరంగా ఉంటే, అది అసలు సిసలు ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబించదని పలువురు ప్రజాస్వామిక వాదులు అభిప్రాయపడుతున్నారు.తొలినాళ్లలో దేశంలో అక్షరాస్యత చాలా తక్కువగా ఉండడం, అప్పటి వరకు ఎన్నికలు అంటే ఎవరికీ తెలిసి ఉండకపోవడం వల్ల తొలి ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైందని భావించినప్పటికీ.. ఆ తర్వాత కూడా పెద్దగా పురోగతి కనిపించలేదు. అక్షరాస్యత పెరుగుతున్నా సరే, పోలింగ్ శాతంలో పెరుగుదల లేకపోవడం అందరినీ ఆశ్చర్యానికి, ఆందోళనకు గురిచేస్తున్న అంశంగా మారింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికల్లో పోలైన ఓట్ల శాతం సగటును లెక్కిస్తే 59.1గా తేలింది.1980ల నుంచి ఇప్పటి వరకు నమోదైన పోలింగ్ శాతం సగటు 61.8 శాతం. దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (%×ు%) విప్లవం మొదలైన తొలినాళ్లలో జరిగిన 1999 ఎన్నికల్లోనూ 59.99 శాతం పోలింగ్ నమోదవగా, 2004లో 58.07 శాతం, 2009లో 58.21 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. అక్షరాస్యతలో వృద్ధి, ఎలక్ట్రానిక్ మీడియా వచ్చినప్పటికీ 60 శాతం మార్కును అధిగమించకపోవడం గమనార్హం.కేంద్ర ఎన్నికల సంఘం గణాంకాలను పరిశీలిస్తే.. 20వ శతాబ్దంలో జరిగిన 13 లోక్‌సభ ఎన్నికల్లో కేవలం 5 పర్యాయాలు మాత్రమే పోలింగ్ 60 శాతాన్ని మించి నమోదైంది. 1967లో 61.04 శాతం, 1977లో 60.49 శాతం, 1984-85లో 64.01 శాతం, 1989లో 61.95%, 1998లో 61.97% (ఎలక్టోరల్ స్టాటిస్టిక్స్ పాకెట్ బుక్, 2021 ప్రకారం) నమోదైంది. ఆ తర్వాత జరిగిన 1999, 2004, 2009 లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ 60 శాతం కంటే తక్కువగానే నమోదైంది.21వ శతాబ్దం ప్రారంభంలో దేశంలోని ఎన్నికల ప్రక్రియలో అనేక సంస్కరణలు వచ్చాయి. 1980ల చివరి నాటికి ఎన్నికల పరిశీలకులు చట్టపరమైన హోదాను పొందారు. బూత్ క్యాప్చరింగ్ వంటి ఘటనలు జరిగినప్పుడు ఎన్నికలను వాయిదా వేసే అధికారం కేంద్ర ఎన్నికల సంఘానికి వచ్చింది. ఎన్నికల చట్టాలతో పాటు అనుబంధ చట్టాల్లోనూ సవరణలు జరిగాయి. రాజకీయ పార్టీలు స్వీకరించే విరాళాల వివరాలను ప్రకటించడం తప్పనిసరిగా మారింది.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు దూర్‌దర్శన్ (%ణణ%), ఆలిండియా రేడియో (%ూ×=%) ప్రభుత్వ ప్రసార మాధ్యమాల్లో అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు సమాన సమయాన్ని కేటాయించడం, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఓటర్ల జాబితాను ఉచితంగా పంపిణీ చేయడం కోసం చట్టపరమైన ఏర్పాట్లు జరిగాయి. 2004లో జరిగిన 14వ లోక్‌సభ ఎన్నికలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (%జుఎవీ%లు) అమల్లోకి వచ్చాయి.గత కొన్ని సంవత్సరాలుగా ఓటింగ్ సమయంలో కనీస సదుపాయాల కల్పన కోసం కేంద్ర ఎన్నికల సంఘం (%జుఙ×%) అనేక చర్యలు చేపట్టింది. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో కనీస వసతులు, అన్ని పోలింగ్ బూత్‌లు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండేలా తప్పనిసరి చేయడం, వికలాంగులకు పికప్ అండ్ డ్రాప్ సదుపాయం, 85 ఏళ్లు పైబడిన వయో వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దే ఓటింగ్ అవకాశం కల్పించడం వంటి మరికొన్ని సంస్కరణలు ఈ మధ్యకాలంలో అమల్లోకి వచ్చాయి. మొత్తంగా గత లోక్‌సభ ఎన్నికల్లో (2019) పోలింగ్ శాతం అత్యధికంగా 67.40 శాతంకు చేరుకుంది.
ఇప్పటి వరకు నమోదైన పోలింగ్ శాతం దేశంలో నమోదైన సగటు పోలింగ్ శాతం కంటే ఎక్కువే. కాకపోతే గత సార్వత్రిక ఎన్నికలతో పోల్చితే స్వల్పంగా తక్కువ. ఇంకో 3 విడతల పోలింగ్ ముగిసేసరికి ఇది మరింత పెరిగే అవకాశం కూడా లేకపోలేదు. ఈ కొద్ది తేడాను ఎన్నికల ఫలితాలతో ముడిపెట్టి చూడలేమని కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అత్యధిక పోలింగ్ శాతం నమోదైనప్పుడే కాదు, అత్యల్ప పోలింగ్ శాతం నమోదైన సందర్భాల్లో కూడా ప్రభుత్వాలు మారిన ఉదంతాలున్నాయి. 1999తో పోల్చితే అటూ ఇటూగా 2 శాతం పోలింగ్ తక్కువే నమోదైనప్పటికీ.. 2004లో ప్రభుత్వం మారి కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (%ఖూూ%) అధికారంలోకి వచ్చింది.
2009లో పోలింగ్ శాతం స్వల్పంగా పెరిగినా సరే యూపీఏ ప్రభుత్వమే మరోసారి అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత 2014, 2019లో జరిగిన ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. 2014లో ప్రభుత్వం మారి బీజేపీ సారథ్యంలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (%చీణూ%) అధికారంలోకి రాగా.. 2019లో మరిన్ని ఎక్కువ సీట్లు సాధించి వరుసగా రెండోసారి అధికారాన్ని సాధించింది. బీజేపీ సొంతంగా 303 సీట్లు సాధించి రికార్డు సృష్టించింది. ఈ పరిస్థితుల్లో పోలింగ్ శాతంలో హెచ్చుతగ్గులు మాత్రమే ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనంగా విశ్లేషించలేమని, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అంశాలు ఇంకా చాలానే ఉన్నాయని అర్థమవుతోంది.ఇకపోతే పోలింగ్ శాతం తగ్గడానికి అధిక ఉష్ణోగ్రతలు, హీట్ వేవ్ వంటి వాతావరణ పరిస్థితులు కూడా కారణమని చెప్పుకోవచ్చు. కొన్ని ప్రాంతాల్లో పంట కాలం ఆలస్యమవడం, రైతులు, రైతు కూలీలు పొలం పనులు వదిలి పోలింగ్‌కు రాలేకపోవడం వంటివి కారణమవుతున్నాయి. బిహార్ వంటి రాష్ట్రాల్లో వలసల ప్రభావం కూడా పోలింగ్ శాతాన్ని ప్రభావితం చేస్తోంది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దక్షిణాది రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికుల నుంచి మొదలుపెట్టి అనేక రకాల కార్మిక ఉద్యోగాల కోసం బిహార్, ఒడిశా వంటి రాష్ట్రాల నుంచి వలస వెళ్తున్నారు. కేవలం తమ ఓటు కోసం వేల రూపాయలు ఖర్చు పెట్టి స్వస్థలాలకు చేరుకునే పరిస్థితి వారికి ఉండదు. ఇలాంటివి కూడా పోలింగ్ శాతం తగ్గడానికి కారణమవుతున్నాయి. పట్టణ ప్రాంత వాసులు వారాంతాల్లో పర్యాటక, తీర్థ యాత్రలకు వెళ్తుంటారు. ఒకవేళ ఆ తేదీల్లోనే పోలింగ్ ఉంటే, వారంతా కూడా పోలింగ్‌కు దూరమవుతున్నారు.ఈ పరిస్థితుల్లో కేవలం ప్రభుత్వ వ్యతిరేకత మాత్రమే పోలింగ్ శాతంలో హెచ్చుతగ్గులకు కారణమని చెప్పలేమని ఎన్నికల విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా నమోదైన పోలింగ్ శాతం ఆధారంగా ఎన్నికల ఫలితాలను ఊహించుకోవడం లేదా అంచనా వేసుకోవడం సరికాదు. దీన్ని ఆధారంగా చేసుకుని భారీ మొత్తంలో బెట్టింగులకు పాల్పడేవారు ఎదురుదెబ్బలు తినడం ఖాయంగా కనిపిస్తోంది.

## అబ్బ ఏం అదృష్టం.. రాత్రికి రాత్రే రూ.1000 కోట్లకు అధిపతైన రైతు.. ఎలాగంటే!



లక్నో, మే 19: అప్పుడప్పుడు కొన్ని విచిత్ర సంఘటనలు చోటు చేసుకుంటూ ఉంటాయి. కటిక పేదవాడు రాత్రికి రాత్రే కోటీశ్వరులు అవడం.. కోటీశ్వరులు దివాలా తీయడం వంటి సంఘటనలు అడపాదడపా వార్తల్లో వింటూనే ఉంటాం. తాజాగా అలాంటి సంఘటన మరొకటి చోటు చేసుకుంది. కూలి పనులు చేసుకుంటూ పొట్టపోసుకునే సన్నకారు రైతును అదృష్టం వరించి ఓవర్‌నైట్ కోటీశ్వరుడై పోయాడు. అతని బ్యాంకు ఖాతాలో దాదాపు రూ.10 వేల కోట్ల జమయ్యాయి. ఈ విషయం తెలియక సాధారణంగా తన బ్యాంకు ఖాతా బ్యాలెన్స్ చెక్ చేసుకున్న సదరు రైతు.. అన్ని వేల కోట్ల రూపాయలు ఉన్నాయని తెలుసుకుని దాదాపు పిచ్చివాడై పోయాడు. ఈ విచిత్ర సంఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకుంది.ఉత్తరప్రదేశ్‌లోని వదోహి జిల్లా నివాసి భాను ప్రసాద్, అతని కుటుంబం వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తోంది. గత వారం అతను తన బ్యాంక్ ఖాతాను తనిఖీ చేసుకుని.. ఒక్కసారిగా గుడ్ల తేలేశాడు. తన కళ్లను తాను నమ్మలేక రెండు సార్లు చెక్ చేసుకున్నాడు. కానీ తాను చూసేది వాస్తవం అని గ్రహించడానికి ఎంతో సమయం పట్టలేదు. తన బ్యాంకు ఖాతాలో ఏకంగా రూ. 99, 99,94,95,999 దాదాపు (రూ. వెయ్యి కోట్లు) జమ అయినట్లు గుర్తించాడు. ఇంత పెద్ద మొత్తం తన బ్యాంకు ఖాతాకు ఎలా వచ్చిందో తెలియక ఆందోళన చెందిన భాను ప్రసాద్.. వెంటనే బ్యాంకుకు వెళ్లి అధికారులను సంప్రదించాడు.బ్యాంకు అధికారులు కూడా ఓ సామాన్య రైతు ఖాతాకు రూ.9,990 కోట్లు ఎలా వచ్చాయో తెలియక కంగారు పడ్డారు. విచారణలో సాంకేతిక సమస్య కారణంగా రైతు ఖాతాలోకి ఇంత డబ్బు చేరినట్లు తేలింది. నిజానికి, భాను ప్రకాష్ ఖాతా కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ ఖాతా అని, సాంకేతిక సమస్య కారణంగా అతని ఖాతాలోకి భారీగా డబ్బు జమ అయినట్లు అధికారులు తెలిపారు. అనంతరం తప్పును సరిచేసి అతని ఖాతాలోని డబ్బు మొత్తం వెనక్కి తీసుకున్నారు. దీంతో రాత్రికి రాత్రే 10 వేల కోట్ల రూపాయలకు యజమానిగా మారిన భాను ప్రసాద్ ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేకపోయాడు. సమస్యను పరిష్కరించేంత వరకూ బ్యాంకు ఖాతాను బ్యాంకు అధికారులు అతని ఖాతాను తాత్కాలికంగా స్తంభింపజేశారు.